
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 5, మే 2025 | 16 పేజీలు





## రైతన్నను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

16లో..



# మావోయిస్టులతో.. మాటల్లేవ్

## నక్సల్స్ లొంగిపోవాల్సిందే.. చర్చల ప్రసక్తే లేదు...

"మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు.

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు.

- తుపాకీ వీడాల్సిందే..
- కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం
- కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేకేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరణ

2లో..



# పల్లెలకు.. నిధుల కొరత

2లో..

- నిధులు రాక పనులకు ఆటంకాలు
- పాలక వర్గాలు లేక 15వ ఆర్థిక సంఘం నిధులు దూరం
- ఆర్థిక భారం భరించలేక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు

కొనరావుపేట, ప్రభాతవార్త

దేశానికి పట్టుకొమ్మలు పల్లెలు. పల్లెలు బాగున్నప్పుడే దేశం బాగుంటుంది. పల్లెల అభివృద్ధే దేశ అభివృద్ధి. అలాంటి పల్లెలకు ప్రస్తుతం తీవ్ర నిధుల కొరత ఏర్పడిరది. దీంతో పల్లెలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పంచాయతీలకు జనాభాను బట్టి నిధులు కేటాయిస్తుంటాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం పంచాయతీలకు వస్తుంటాయి. జనాభాను బట్టి రూ.80వేల నుంచి రూ.లక్ష వరకు ఈ నిధులు ఖాతాల్లో జమా అవుతుంటాయి. కానీ 2024 ఫిబ్రవరి 1వ తేదీతోనే పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిపోవడంతో



# నీట్ పరీక్ష ప్రశాంతం



2లో..

- 2914 మంది విద్యార్థులు హాజరు..
- 61 మంది విద్యార్థులు గైర్హాజర్..
- కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం గా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ,

# మావోయిస్టులతో మాటల్లేవు

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ సంచలన వాఖ్యలు చేశారు. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్దతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? "అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేదం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? మాజీ ముఖ్యమంత్రికేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు, మళ్ళీ కనబడడు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్థిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ధి కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ప్రజలను మభ్యపెట్టడానికి డ్రామాలాడుతున్నయ్. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కాపాడుతోంది. 6 గ్యారంటీల వైఫల్యాలపై మాట్లాడకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ ను కాపాడుతోంది. ఇప్పుడు ఆ రెండు పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతూ ప్రజా సమస్యలను, 6 గ్యారంటీలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయ మాటలను జనం నమ్మడం లేదని వివరించారు...

# పల్లెలకు నిధుల కొరత

మొదటి పేజి తరువాయి..

అప్పటి నుంచి గ్రామాల్లో ఆయా పనులకు తీర్మాణాలు చేయడం నిలిచిపోయింది. దీంతో గత ఏడాది కాలంగా నిధులు రావడం లేదు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం సైతం జనాభా ప్రకారం ఒక్కో పంచాయతీకి సుమారు రూ.40వేల వరకు నిధులు ఇచ్చేది. కానీ తీర్మాణాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఖజానాలో డబ్బులు లేకపోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం నిధులు విడుదల చేయడం లేదు. కేవలం పంచాయతీ కార్మికుల వేతనాలకు సరిపడా డబ్బులు మాత్రమే ఇస్తుండటంతో మిగితా పనులు చేపట్టలేని పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తోంది.

ప్రతి చిన్న పనికి డబ్బులు అవసరం అవుతుండటంతో పని చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. కనీసం ట్రాక్టర్లో డీజిల్ పోయించేందుకు కూడా డబ్బుల్లేక చెత్త సేకరణకు గ్రామాల్లో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అంతేగాకుండా నర్సరీలు పెంచడం, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ప్రకృతి వనాల నిర్వహణ తదితర పనులకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చించి వీటిని నిర్వహిస్తున్నారు. వారికి వచ్చే నెల జీతం రూ.30వేలల్లో పంచాయతీ ఖర్చులకే సుమారు రూ.16వేల వరకు వెచ్చిస్తున్నట్లు చెబుతున్నారు. ఖర్చులకు సంబంధించి బిల్లులు గత ఏడాది కాలంగా పెండిరగ్‌లో ఉండటంతో ఆర్థికభారంతో అవస్థలు పడుతున్నారు. ఒక్కో పంచాయతీ కార్యదర్శికి రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉందని తెలుస్తోంది. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, మరో ఐదు నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 100కు పైగా చిన్న పంచాయతీలే ఉన్నాయి. సుమారు వెయ్యి లోపు జనాభా కలిగిన గ్రామాలకు ఏడాదికి రూ.లక్ష వరకు నిధులు రాగా అంతకంటే అధికంగా జనాభా కలిగిన పంచాయతీకి రూ.లక్షకు పైగా నిధులు వస్తుంటాయి. ముఖ్యంగా చాలా గ్రామాలు 500 జనాభా కంటే తక్కువగా ఉన్నాయి.

ఇలాంటి వాటికి మరింత తక్కువ నిధులు వస్తుంటాయి. దీంతో అన్ని పంచాయతీల్లో ఒకేరకమై పనులు చేపట్టాల్సి ఉండటం కారణంగా ఈ చిన్న పంచాయతీల్లో వచ్చిన అరకొర నిధులతో పనులు చేపట్టడం సమస్యగా మారుతోంది. ఏది ఏమైనా నిధుల కొరత కారణంగా పల్లెలు సమస్యల వలయంలో చిక్కుకోగా, తమ సొంత డబ్బుతో పనులు చేయించిన కార్యదర్శులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు.

# నీట్ పరీక్ష ప్రశాంతం

మొదటి పేజి తరువాయి..

ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. కలెక్టర్ వెంట నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల



ప్రిన్సిపాల్ రామకృష్ణ, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలన:**

స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ నీట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా వసతుల కల్పన.. విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అన్ని వివరాలను తెలుసుకున్నారు. పోలీసుల భద్రత.. విద్యార్థుల బయోమెట్రిక్, తనిఖీలు.. వివిధ అంశాలను కనుక్కొన్నారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా సాగిందని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.

# మంత్రులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ, బానోత్ రవి చందర్

*ములుగు, మే 4, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గట్టమ్మ దేవాలయం వద్ద రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మర్యాదపూర్వకంగా పూల మొక్కలు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, సీతక్క గట్టమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

*నర్సంపేట, మే 4, ప్రభాతవార్త*



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదివారం పరిశీలించారు. ఇటీవల అకార వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాటిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్‌లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి రెడ్డి, తాహసీల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఆర్టిస్ట్‌ను సన్మానించిన ఎమ్మెల్సీలు

*నర్సంపేట, మే 4, ప్రభాతవార్త*



ముప్పై సంవత్సరాలుగా సమాజ హితం కోరుతూ సూక్ష్మ కళాకండాల సమాజానికి సందేశాన్ని ఇస్తున్న నర్సంపేట కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్‌కు వరంగల్ నగరంలో జరుగుతున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశిష్ట పురస్కారాన్ని ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవన్‌కుమార్‌లు సన్మానించారు.

# సమస్యలు పరిష్కారంకు నోచుకోక ఉద్యోగుల్లో దెబ్బతింటున్న ఆత్మ విశ్వాసం

**ఉద్యోగ జెఎసి చైర్మన్, జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఉద్యోగులందరూ కష్టపడి పని చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకు పోయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావటానికి కష్టపడి పని చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో ఉద్యోగులకు సంబంధించిన చాలా సమస్యలు పెండిరగ్‌లో ఉన్నాయని, సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింటున్నదని ఉద్యోగ జెఎసి చైర్మన్, జిల్లా టిఎన్‌జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ అన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ఉద్యోగుల జెఎసి సదస్సులో ఆదివారం ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు సంబంధించిన పెండిరగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన ఐదు డిఎలను వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పిఆర్‌సిని 51శాతం కూడిన ఫిట్మెంట్‌ను ప్రకటిస్తూ అమలు చేయాలని, ఎంప్లాయిస్‌కు సంబంధించిన ఇహెచ్‌ఎస్‌ను అమలు చేస్తూ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని, అంగన్వాడీ టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం తప్పదని, ప్రభుత్వానికి అండగా ఉంటూనే ఉద్యోగుల సమస్యల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారు శాఖ అధ్యక్షుడు తూం రవీందర్, టిఎన్‌జిఒ కార్యదర్శి సత్యనారాయణ, టిజిఒ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, ఎర్ల కొమురయ్య, శంకర్ యాదవ్ తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-ఆట పాటలతో హంగామా**

**-గురువులకు సన్మానం**

ఓదెల ప్రభాత వార్త:





22 సంవత్సరాల క్రితం ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆదివారం కొలనూరు జెడ్పి హైస్కూలు ఆవరణలో 20022003 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కటిగా సభ ఏర్పాటు చేసుకొని చదువు చెప్పిన గురువులను రప్పించుకొని పాదాభివందనాలతో మొదలుపెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థి విద్యార్థులు తమ కలయిక ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమని నాటి విద్యార్థులుగా ఉన్న వారు నేడు కుటుంబ యజమానులుగా బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఒక వేదికను ఏర్పాటు చేసుకొని అందరూ కలుసుకోవడం నిజంగా నేటి కాలంలో ఎంతో మంచి మార్గమని దానితో నిరంతరం ఒక వేదికతో పలువురికి సహాయ సహకారాలు అందించే అలవాటు చేసుకోవాలని నాటి స్నేహితులను మరవకుండా నేటి వరకు తోడుగా నిలవాలని అలాగే సభ వేదికపై ముందుగా ఒకరినొకరు కుటుంబ సభ్యులతో పరిచయాలు చేసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో హంగామా చేసుకున్నారు. చదువు కున్న రోజులను మిత్రులను మరువ కుండా స్నేహ్ లను పెం చుకొని మంచి మార్గం లో నడుచు కోవాలని ఈ సంద ర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు జంగా కుమార్ రెడ్డి, జంగం భాస్కర్ యాదవ్, కర్రె ప్రభాకర్‌రెడ్డి, ఓదెల నరేందర్, సుమన్, శ్రీనివాస్, సంధ్య, సుధారాణి, భవాని, కృష్ణవేణి, శిరీష, స్వప్న పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న డిపిఓ

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కు ఆలయ లాంచనాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్యకు జూనియర్ అసిస్టెంట్ ముదసాని కుమారస్వామి శాలువాతో ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసినారు డిపి ఓ వెంట గోలి చంద్రమౌళి ఉన్నారు అదేవిధంగా జాతర దినం ఆదివారం కావడంతో పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినారు

## అలుపెరగని పోరాట యోధురాలు కన్నమ్మ

**-చావా వెంకటరెడ్డి**

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త :



అలుపెరుగని ఉద్యమ పోరాటాలతో కమ్యూనిస్టు మహిళా సమర యోధురాలు పేరుగాంచిన గొప్ప నాయకురాలు దివంగత పశ్య కన్నమ్మ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి అన్నారు. ఆదివారం పశ్య కన్నమ్మ చిత్రపటానికి ఆమె నివాస గృహంలో పూలమాలలు వేసి నివాళి అర్పించ దంతోపాటు కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ విప్లవ సానుభూతిని తెలిపారు. నాటి తెలంగా ణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమంలో హుజూర్ నగర్ తాలూకా ప్రాంతంలో గుర్తొచ్చేది పశ్య రాంరెడ్డి, కన్నమ్మ కుటుంబమే అన్నారు. ఒక పోరాటయోధుడు దొంతి రెడ్డి శంబిరెడ్డి సోదరీమణిగా, మరొక పోరాటయోధుడు రామ్ రెడ్డి సతీమణిగా పశ్య కన్నమ్మ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జీవితాంతం పేద కార్మిక కర్షక, మహిళల పక్షాన ఎనలేని రాజీ లేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆమె నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసు కొ ని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఆమె కుటుంబ స భ్యులపైన, ఈ ప్రాంత సిపిఐ అనుబంధ యువత, మహిళల పై ఉందని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ప్రియదర్శిని విద్యాసంస్థల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస రెడ్డి, సిపిఐ నాయకులు గన్నా చంద్రశే ఖర్, ఎల్లా వుల రాములు, బెజవాడ వెంకటే శ్వర్లు, సిపిఐ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, పుస్తెల సృజన, కొప్పోజు సూర్య నారాయణ, ఎల్లావుల రమేష్, ఇతర సిపిఐ నాయకులు, బంధువు లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## 11 కెవి విద్యుత్ తీగ తెగి వాహనాలు దగ్ధం

**-టాటా మ్యాజిక్ పాసింజర్,స్కూటీ ,మొక్క జొన్న కంకులు దగ్ధం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :





11 కెవి విద్యుత్ వైరు తెగిపడి టాటా మ్యాజిక్ పాసింజర్, స్కూటీ వాహనాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి అక్కడే ఆరబోసిన మక్క కంకులు సైతం కాలి పోయిన ఘటన గొల్లపల్లి మండలం కేంద్రంలోని చైతన్య నగర్ లో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి చైతన్య నగర్ లో నివాసం ఉంటున్న అర్గనపెల్లి పద్మ ఇంటిముందు విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి వెనుగుమట్లకు వెళ్ళే 11 కెవి విద్యుత్ లైన్ ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతం లో ప్రమాద వశాత్తూ విద్యుత్ తీగ తెగి ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న టాటా మ్యాజిక్,స్కూటీ పై పడటంతో వాహనాలు పూర్తిగా కాలిపోయాయి పక్కనే ఆరబోసిన మొక్కజొన్న కంకులు సుమారు మూడు క్వింటాళ్ల మేర కాలిపోయాయి వాటి విలువ సుమారు 6 లక్షల రూపాయలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. దగ్గరే ఉన్న వాటర్ ట్యాంకర్ వద్ద నుండి వాటర్ తో చల్లార్పటంతో పెద్ద ప్రమాదం తప్పింది ప్యాసింజర్ వాహనం పూర్తిగా కాలిపోవటంతో ఉపాధి కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలని పద్మ కుమారుడు వేణు కోరాడు. గత సంవత్సరం లో రెండు సార్లు 11 కెవి తీగలు తెగిపడ్డాయని చుట్టూ పక్కన ఉన్న గృహాలకు కరెంట్ షాక్ రావటంతో విద్యుత్ అధికారులకు తెలుపటంతో వాటిని సరి చేశారని వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశముందని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని పదిహేను రోజుల క్రితం సైతం విద్యుత్ అధికారులకు పిర్యాదు చేశామని స్థానికులు తెలిపారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యుత్ తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళ పై కోతుల దాడి

**- తీవ్ర గాయాలు**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:




హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఆదివారం కోతుల దాడిలో ఒక మహిళ తీవ్రంగా పట్టణంలోని విద్యానగర్ లోని మూడో రోడ్ లో ఆదివారం కోతుల మంద భారీ సంఖ్యలో తిరుగుతూ పుల్లూరి త్రివేణి అనే మహిళను తీవ్రంగా గాయపరిచింది. పట్టణంలోని పలు ప్రాంతాలలో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇండ్లలోకి వెళ్లి ఇంట్లో ఉన్న సామానును చిందరబంధర చేయడమే కాకుండా అడ్డువచ్చిన వారిని కొరకడం, గాయపరచడం చేస్తున్నాయి. రోడ్లపై, చెట్లపై ఎక్కడపడితే అక్కడ కోతుల గుంపులు ఉంటుండడంతో ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు కోతులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

## సమోసాలో బొంత పురుగు

**-ఖనిలోని ఓ బేకరీలో ఘటన**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని నగరంలో బేకరీల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరుతున్నాయి. మొన్నటికి మొన్న నగరంలోని ఓ బేకరీలో కాలం చెల్లిన పదార్థాలతో కేక్‌లు, స్వీట్లు తయారు చేస్తుండగా, నగర పాలక సంస్థ అధికారుల తనిఖీల్లో బయటపడిన సంఘటన విదితమే. తాజాగా శనివారం రాత్రి గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ బేకరీలో సమోసాలో ఏకంగా బొంత పురుగు ప్రత్యక్షమైంది. తిలక్ నగర్‌కు చెందిన పీక భరత్ అనే యువకుడు మార్కండేయ కాలనీలోని బేకరీకి వెళ్లి సమోసా కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ సమోసాను తింటుండగా అందులో బొంత పురుగు రావడంతో బేకరీ యజమానిని అడిగితే అది పక్కన పడేసి మరొకటి తీసుకో అంటూ చేతిలో పెట్టాడని భరత్ పేర్కొన్నాడు.

# భార్య కాపురానికి రావాలంటూ అత్తగారింటి ముందు అల్లుని బైఠాయింపు

కోరుట్ల, ప్రభాతవార్త :



తన భార్య కాపురానికి రావాలంటూ అత్తగారింటి ముందు అల్లుడు బైఠాయించిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. తన భర్త కాదంటున్నడని, అదనపు కట్నం తేవాలని ఒత్తిళ్లు తెచ్చే ఘటనలు చూస్తుంటాం కానీ భార్య కాపురానికి రావాలని ఓ భర్త తన కుటుంబ, మహిళా సంఘ సభ్యులతో నిరసన తెలపడం భిన్నంగా మారింది. బాధితుడు గాజుల అజయ్ వివరాల ప్రకారం పట్టణంలోని ప్రకాశం రోడ్డు కాలనీకి చెందిన శివానితో అదే ప్రాంతానికి చెందిన గాజుల అజయ్ కి నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. భార్య గర్భం దాల్చిన తర్వాత అజయ్ ఉపాధి కోసం గల్ఫ్ వెళ్ళాడు. అత్తారింట్లో అత్త మామలతో కలిసి శివాని ఉంటుండగా, మూడేళ్ల క్రితం శివాని బాబుకు జన్మనివ్వగా, అత్త మామలతో గొడవలతో కొద్ది నెలల క్రితం శివాని పుట్టింటికి వచ్చింది. అజయ్ తన భార్య శివానికి ఫోన్ చేసిన రిసీవ్ చేసుకోకపోవడంతో గత 10 నెలల క్రితం ఇండియాకు వచ్చాడు. తన భార్యకు ఎన్నిసార్లు నచ్చజెప్పినా తనకు దూరంగా ఉంటుందని, తన కుమారుడిని ఇప్పటివరకు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భార్య అత్త, మామలను అనాథశ్రామంలో చేర్పించాలని వేధింపులకు గురి చేస్తుందని తెలిపాడు. అత్త, మామ వద్దంటే వేరు కాపురం పెట్టడానికి సిద్ధపడ్డానని, భార్య కోసం గల్ఫ్ నుంచి కోరుట్లకు వచ్చి బట్టల దుకాణంలో పని చేస్తున్నానన్నాడు. తన భార్య, కుమారుడు తనకు కావాలని భార్యను కాపురానికి పంపించాలని వేడుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు కుటుంబాల సభ్యులను సముదాయించి స్టేషన్ కు తరలించారు. కాగా మహిళ సంఘాల సభ్యులు అజయ్ కి మద్దతుగా నిలిచారు.

### అత్తమామలతో తనకు ప్రాణహాని ఉంది : శివాని

అత్తమామలతో తనకు ప్రాణహాని ఉందని అందుకే తాను పుట్టింటికి వచ్చానని శివాని తెలిపింది. తన ఒంటిపై ఉన్న బంగారు నగలు లాక్కున్నారని, మానసికంగా హింసిస్తు, తనను చంపాలని చూస్తున్నారన్నారు. గతంలో అత్తమామల వేధింపులు తాళలేక పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. పోలీసుల ఎదుటే తనను నానా దుర్భాషలాడారని, తనకు అత్తింట్లో రక్షణ లేదని తన భర్తతో కాపురం చేయలేనని, తాను అత్తగారింటికి వెళ్ళనని చెప్పింది.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పి ఆర్ బి ఎం జూనియర్ కళాశాలలో 1992-94, 1993-95 రెండు బ్యాచ్ల విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. కళాశాల సమయంలో విద్యార్థుల ఈ మధ్య జరిగిన సంఘటన నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శక్కరి వెంకటేశం, విద్యాసాగర్, పిన్నంశెట్టి భానుమూర్తి, షరీఫ్, జూనియర్ కాలేజీ ప్రస్తుత ప్రిన్సిపల్ పోతని ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సు

**పైలెట్ ప్రాజెక్ట్ గా బుగ్గరాం**

**మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు**

**రెండు రెవెన్యూ బృందాల నియామకం వెరిఫికేషన్ బృందాలు**

**కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాతిపదికన జిల్లాలోని బుగ్గరాం మండలంను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు రెవిన్యూ సదస్సుల నిర్వహణ కోసం రెండు రెవెన్యూ బృందాలను నియమించామని అన్నారు. ఈ బృందాలు షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో ప్రతి రోజు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ప్రతి రోజు ఒక్కో బృందం ఒక గ్రామం చొప్పున రోజుకు రెండు గ్రామాలలో సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ భూ సంబంధిత పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్,, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, సరిహద్దు సమస్యలు, పార్ట్ బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు, పట్టా లేకుండా ప్రభుత్వ భూములు కబ్జా కలిగిన వివరాలు సేకరణతదితర భూ సమస్యలను సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వమే నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారుఅర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి సహకారం అందించేందుకు వీలుగా దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరిపేలా వెరిఫికేషన్ బృందాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. భూ సమస్యలు కలిగిన రైతులు, ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

### కార్మికులకు సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు అందించాలి

హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :

పట్టణంలో సొంత ఇల్లు లేని పెయింటర్ కార్మికు లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు మం జూ రు చేయాలని సిఐ టియు అనుబంధ పెయిం టింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిఐటి యు శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎన్నో బహుళ అంతస్థులకు రంగులు దిద్దే కార్మికులకు రేషన్ కార్డులు, సొంత ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని, గత ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు వస్తాయని ఆశించిన రాలేదని ఇప్పటికైనా రేషన్ కార్డులు అర్హులకు అందించి ఆదుకో వాలని, అలాగే పట్టణ పరిధిలో రామ స్వామి గుట్టవద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను కార్మికుల కు మంజూరు చేయాలని కోరారు, వెల్ఫేర్ బోర్డు లో కార్మిక కుటుంబాల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించడంలో ప్రభు త్వం నిరక్ష ్యం వహిస్తుందని, వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకొని రెన్యువల్ కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వమే రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 11న జరి గే పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ ను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.

## ధన్వంతరి దేవాలయం పూజారి ఇంట్లో శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య నరసింహ భారతి మహాస్వామి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





జగద్గురు శంకర దత్తాత్రేయ మహాసంస్థానం శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య నరసింహ భారతి మహాస్వామి గారు ఈరోజు సూర్యనారాయణ ధనలక్షి ్మ సహిత ధన్వంతరి దేవాలయం ప్రధాన పూజారి శ్రీమాన్ చిలక ము క్కు రాజుగారి నివాసానికి విచ్చేసి, భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు ఈనాటి కార్యక్రమంలో చిలుక ముక్కు రాజుఆచార్య,,చిలుక ముక్కు విష్ణుఆచార్య, రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

# ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

**- ఎమ్మెల్సీ రవీందర్‌రావు**

నెల్లికుదురు,మే 4, ప్రభాతవార్త

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని,ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ తక్కెళపల్లి రవీందర్‌రాదు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గ్రామస్థుల సంపూర్ణ సహాయ సహకారాలతో నిర్మాణ చేపడుతున్న శ్రీసీతారామ మందిర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి మందిర నిర్మాణ స్ఫూర్తిప్రధాత ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు,సంధ్యారాణి దంపతులు హాజరై వారి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శ్రీరాముని పేరుతో ముడిపడి ఉన్న శ్రీరామగిరిలో శ్రీరామ మందిర నిర్మాణం నిర్మించడం మంచి ఆలోచన విధానమని,ఈ నిర్మాణానికి కుల,మతాలకు అతీతంగా కలిసికట్టుగా గ్రామస్తులందరూ పాలుపంచుకోవడం మంచిదని,నావంతు సహాయ సహకారాలతో పాటు ప్రభుత్వం నుండి కూడ సహకారం అందేలా చూస్తామన్నారు.మందిర నిర్మాణం హైద్రాబాద్ వాస్తుశాస్త్ర నిపుణులు పండితులు లక్ష్మినర్సింహా స్వామి,ఉపాసకులు కందకుంట్ల జ్వాల నర్సింహామూర్తి, బుచ్చమాచార్యుల వేదమంత్రోచ్ఛాయల మద్య కార్యక్రమం జరుగగా,గ్రామంలోని ఇంటింటి నుండి భక్తులు మంగళహారుతులతో తరలివచ్చిన భక్తుల మద్య ఘనంగా నిర్వహించారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని చిన్న మెట్ పల్లి గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గము సస్యశ్యామలంగా పాడిపంటలతో తులతూగేలా ఆశీర్వదించాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లె నరసయ్య, ఎడమల ఏకాంబరం, పెదగిరి సతీష్, సంధి రెడ్డి, అనంతరెడ్డి, నాగులపల్లి, జై రెడ్డి, డాక్టర్ సురేష్,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టోల్ రుసుము మినహాయింపు పట్ల హర్షం

నేరేడుచర్ల మే 4 ప్రభాతవార్త



జడ్చర్ల భద్రాచలం రహదారి ఆలగడప టోల్గేట్ యాజమాన్యానికి అఖిలపక్ష నేతలు కృతజ్ఞతలు తెలిపారు. టోల్గేట్ సమీపంలోని పట్ట ణ ప్రజల వాహనాలకు టోల్ రుసు ము నుండి మినహాయింపు ఇవ్వాలని కోరిన మేరకు ఆమోదం తెలిపి అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం టోల్గేట్ మేనేజర్ ఇబ్రహీం ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నేతలు నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, దొండపాటి అప్పిరెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, మర్రు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్, గోపిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ బైపిసి సిఇసి ఎం ఈ సి గ్రూప్స్ ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి. సరితా దేవి తెలిపారు ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న ప్రకటిస్తామని 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు విద్యార్థులు సంబంధిత వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ప్రతి గ్రూపులో 40 సీట్లు పరిమితమని దరఖాస్తుకు ఎటువంటి ఫీజు లేదన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లు విద్యార్థి యొక్క పూర్తి పేరు తల్లిదండ్రుల వివరాలు డేట్ అఫ్ బర్త్ ఆధార్ కార్డు నెంబరు క్యాస్ట్ నేటివ్ అడ్రస్ ఏ కోర్సులో జాయిన్ అవ్వాలి అనుకుంటున్నారు పదవ తరగతి మార్కులు సబ్జెక్టు వారీగా నమోదు చేయాలని సూచించారు .

## మానవసేవయే మాధవసేవ

-ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలి.

-ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాథ్ని శంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మానవసేవయే మాధవ సేవ అనిసమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ సంఘ చాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం జగిత్యాల వాల్మీకి ఆవాసం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సేవా సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవా విభాగం.. సేవా భారతి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సుమారు లక్ష 50 వేల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జగిత్యాలలో ఏర్పాటుచేసిన వాల్మీకి ఆవాసం ద్వారా ఎంతోమంది గ్రామీణ, నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా, ఉత్తమ దేశభక్తి పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుం దన్నారు. వాల్మీకి ఆవాసం ద్వారా సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు 160 మంది నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అందించగా వారు స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వెనుకబడిన బస్తీల్లోని పిల్లలకు చదువుతోపాటు సంస్కారం అందించాలనే ఉద్దేశంతో "అభ్యాసిక" పేరుతో ఫ్రీ ట్యూషన్ సెంటర్ల ను గత ఐదు నెలల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ట్యూషన్ సెంటర్లో చదువుతున్న పిల్లల కోసం వేసవి సెలవుల్లో పది రోజులపాటు ప్రత్యేక శిక్షణ ను అందించేందుకు ఉచితంగా సంస్కార సాధన శిబిరాన్ని వాల్మీకి ఆవాసంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిబిరంలో ఆరు కేంద్రాల నుండి 80 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని, వీరికి యోగ, కరాటే, ఆటలు, దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యం, కోలాటం తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సమాజంలో ఎంతోమంది సామాజికంగా, ఆర్థికంగా విద్యాపరంగా వెనుకబడిన వారు ఉన్నారని, వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత తోటి సమాజంపై ఉందన్నారు. సమాజంలో అసమానతలను తొలగించి తోటి బంధువులను ఆదుకునేందుకు సేవా భారతి చేపట్టే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్తినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, శారీరక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఉత్తూరి గంగాధర్, కంకనాల నీరజ, మదన్ మోహన్ రావు, తుంగూరి సురేష్, సంపూర్ణ చారి, సత్యం, గుండ సురేష్, బెత్తేపు లక్ష్మణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి

విద్యార్థినిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



విద్యార్థుల తాము ఎంచుకున్న లక్ష్యం ను సాధించాలంటే తప్పనిసరిగా పాఠశాల స్థాయి నుండి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని 198384 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి రవినందన్ రావు అన్నారు. ఇస్రో నిర్వహిస్తున్న యువ విజ్ఞాన కార్యక్రమం 2025 కు ఎంపికైన కొడిమ్యాల మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థిని కోలకాని అశ్వినిని వారి స్వగ్రామం మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఆదివారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సైన్స్ గణితం పట్ల మరింత ఎక్కువ శ్రద్ధచూపి సమాజ హిత వినూత్న ఆవిష్కరణలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు తెలియజేశారు. దేశవ్యాప్తంగా వేలాదిమంది తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా వారి నుండి 350 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో మన తెలంగాణ రాష్ట్రం నుండి ఈసారి 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి నలుగురు విద్యార్థులు ఉండడం హర్షదాయకమని అన్నారు. ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ లో అంతరిక్ష సాంకేతికత అనువర్తనాలపై జరిగే శిక్షణ కార్యక్రమంలో అశ్వినితోపాటు పెద్దపెల్లి జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు సాత్విక, సిరివెన్నెల, సాయి వర్షితలు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు చెన్నమనేని మహేందర్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో అశ్విని ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్టు తెలుపుతూ తక్షణమే కొంత నగదును విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం భూమేశ్వర్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రావు, అంకం జనార్ధన్, గంగాచారి, ముమ్మాడి లక్ష్మణచారి, శ్రీనివాస్, గంగరాజం, తల్లిదండ్రులు లక్షీ ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజావాణి యథాతదం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి ఈ నెల 5 నుండి యథాతదం గా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమవారం 5.నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు.

## గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల్లో భాగంగా పోచమ్మ బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి బోనం నెత్తిన పెట్టుకొని బైండ్లల్లో ఆటలు డప్పు చప్పుల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## గజ స్థంభం ప్రతిష్టాపణ కార్యక్రమంలో పాల్గొన్న దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయ గజ స్థంభం నవ గ్రహాల విగ్రహ ప్రతిష్టాపణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, వెల్దుర్తి మాజీ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్, నాయకులు మురళి, సింగం ,ఆనందం, మల్లేష్, లింగన్న, మోహన్, మహేష్, హరీష్ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



తారక రామారావునగర్ చెందిన కొడిత్యాల కృష్ణమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వెంట జెల్ల రవీందర్ షేక్ సిరాజ్ కొండ నాగేంద్ర కొండ వేణుగోపాల్ చంటి ప్రశాంత్ షేక్ ఇమ్రాన్ మన నేస్తం సభ్యులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిప్పనపేట గ్రామానికి చెందిన నల్వాల నరసయ్య ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును 4 లక్షల 50 వేల బాండ్ ను అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో కరెంట్ రావడానికి ముఖ్య కారణం కాంగ్రెస్ పార్టీ అని ఎన్ టి పి సి సింగరేణి తర్మాల్ ప్రాజెక్ట్ శ్రీరామ్ సాగర్ హైడ్రో కరెంట్ ఉత్పత్తికి కాంగ్రెస్ పార్టీ హయం లోనేవై యస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంట్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో బీద మధ్యతరగతి ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అమలు చేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం లో దేశానికి ఆదర్శంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు రౌతు గంగాధర్ మూలాసపు మహేష్ ధూమాల రాజ్ కుమార్ డా.విజయ్ శేఖర్ గౌడ్ తొలిప్రేమ శ్రీనివాస్ రాకేష్ రవిశంకర్ ఉప్పరి రెడ్డి ఏ డి ఈ జవహర్ నాయక్ ఏ ఈ లు ప్రవీణ్ సుందర్ సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్ మోడల్‌గా కులగణన

### దేశం లో ఎక్కడ లేని విధంగా

### కులగణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



దేశానికే రోల్ మోడల్ గా మన కులగనన నిలిచిందని,దేశం లో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగనన చేపట్టడంతోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టెందుకు ముందుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సహాయం అందిస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇందులో కోరుట్ల పట్టణం కు 620, మెట్పల్లి పట్టణం కు 560, నియోజకవర్గంలోని మిగతా గ్రామాలకు 20 నుండి 30 ఇళ్ల వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు కట్టించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అడపదడప డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి చేతులు దులుపుకున్నారే తప్ప పేదలకు పక్కా ఇండ్లు నిర్మించలేదని అన్నారు. చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం ప్రాణాలికబద్ధంగా పథకాలు ప్రవేశపెడుతుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రాదంతం చేయడం సమంజసం కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశం లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారాన్నారు. పథకాల అమలు కొద్దిగా ఆలస్యం జరిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, యమ రాజయ్య, భరత్, రవీందర్, రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతారంలో ముందస్తు బడి బాట

### పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు

### పంపించొద్దు అంటూ ఏకగ్రీవ తీర్మానం

కథలాపూర్ ప్రభాతవార్త:



పీఎంశ్రీ ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలో పోతారంలో గ్రామ పెద్దలు,కుల పెద్దలు,మహిళా సంఘ సభ్యులు అందరూ ఆదివారం ముందస్తు బడిబాటలోపాల్గొన్నారు. కాగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అందుబాటులో మంచి విద్య ఉండగా .ప్రైవేటు పాఠశాలలకు పంపి అనవసరమైన ఆర్థికభారం కలిగించుకోవద్దని ప్రభుత్వ పాఠశాలకే మన పిల్లలను పంపుదాం,అని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటి వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పులి శిరీష హరి ప్రసాద్, మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, ఏ ఏ పి సి చైర్మన్ లావణ్య, వివో ఏ పోగుల తిరుమల. జెడ్ పి హెచ్ ఎస్ హెచ్‌ఎం నరహరి, పిఎస్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అన్ని కులాల ఊరు పెద్దమనషులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200507 సంవత్సరంలో చదివిన ఇంటర్ విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ప్రిన్సిపాల్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పూర్వ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం చేయడం ద్వారా స్నేహభావం బలపడుతుందని, పూర్వ విద్యార్థులు ఎల్లప్పుడూ కలిసి ఉండాలని, కష్టసుఖాల్లో పలుపంచుకోవాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఈ కళాశాల నుండి ఇంటర్ లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వెంకటేశ్వర్లు, వెంకన్న, సమ్మయ్య, నాగేందర్ మరియు పూర్వ విద్యార్థులు రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కథలాపూర్ ప్రభాతవార్త:



కథలాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన 1999-2000 సంవత్సరనికి చెందిన విద్యార్థులు. 25 సంవత్సరాల తరువాత మండల కేంద్రంలోనీ ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలన్నిటిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు భూమా చారి, అఖిల్ అహ్మద్, శ్రీనివాస్, అంజయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి సిబ్బందిని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అగ్ని ప్రమాదం చుట్టు ముట్టిన మేమున్నామంటూ ప్రాణాలను పణంగా పెట్టి సమాజాన్ని కాపాడే వారే అగ్నిమాపక సిబ్బంది అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎండీ వహీదుల్లా ఖాన్,మధుకర్. రంజిత్,చంద్రశేఖర్,నరేష్,మహర్షి, నికిల్,రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు లారీ బోల్తా

**మణుగూరు, ప్రభాతవార్త, మే 04 :**

మణుగూరు మండలం రామానుజవరం గ్రామం వద్ద ఆదివారం బొగ్గు లారీ బోల్తా పడింది. మణుగూరు ఏరియా నుంచి బీటీపీఎస్‌కు వెళ్తున్న బొగ్గు లారీ రామానుజవరం గ్రామం వద్ద గేదెలు అడ్డు రావడంతో డ్రైవర్ తప్పించే క్రమంలో అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మెట్‌పల్లి వార్త

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆపదలో ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందచేయడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణ లోని జువ్వాడి భవన్ లో మండల,పట్టణ సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.7,28,000/ల విలువ గల సీఎం సహాయక నిధి చెక్కులను ఆదివారం జువ్వాడి నర్సింగరావు అందచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందని,ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల తిపిరెడ్డి అంజిరెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరి పెద్దమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన నీలగిరి పెద్దమ్మ జాతర మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి భూమారెడ్డి, బొల్లం ప్రకాష్,కొమ్ముల రాజారెడ్డి వాకిడి రాజారెడ్డి,తేలు సాయి, బొల్లం రఘు,అల్లూరి మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఇసుక జోరుపట్టించుకోని అధికారులు

**నర్సింహులపేట,మే 4, ప్రభాత వార్త**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ మండలంలో ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కి మండలంలోని ఆకేరువాకు ప్రాంతమైన కౌసల్యదేవపల్లి రామన్నగూడెం అక్కిరాల గ్రామాల నుండి ఇసుక జోరుగా కొనసాగుతుంది ఇసుకను నియంత్రించే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తమ ఇష్టానుసారం రాత్రి తేడా అనేది లేకుండా జోరుగా ఇసుకను తరలిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆఖీరు వాగు ప్రాంతం నుండి ఇసుకను తరలించకుండా అడ్డుకోవాలని రైతులు వాపోతున్నారుఅనుమతులు లేకుండా ఇసుకను తలిస్తే కేసులు నమోదు చేస్తున్నాంతాసిల్దార్ నాగరాజుమండలంలోని ఆకీరు వాగు ప్రాంతం నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తాసిల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు

# ప్రభుత్వ నిరక్ష్యంల్ల వల్లనే నేతన్నల ఆత్మహత్యలు

### బత్తుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రభుత్వం నిరక్ష ్యంల్ల వల్లే నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నాయని సిఐటియు పవర్లు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు. ఆత్మహత్య చేసుకున్న బత్తుల విట్టల్ కుటుంబాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్లలో ప్రభుత్వం , అధికారులు అనుసరిస్తున్న నిరక్ష ్య వైఖరి కారణంగానే నేతన్నల ఆత్మహత్యలు పునరావృతమవుతున్నాయని ఒకవైపు నేత కార్మికులకు ఉపాధి కల్పించి అన్ని విధాల ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం , అధికారుల అలసత్వం కారణంగానే ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని మండిపడ్డారు. సిరిసిల్లలో నేతన్నలకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలను నివారించాలని పెద్ద ఎత్తున పోరాటం చేసిన సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్పత్తి చేయించిన బతుకమ్మ చీరల వలన కొంతమంది పెట్టుబడిదారులు , పెద్దపెద్ద యజమానులకు మాత్రమే లబ్ధి చేకూరిందని మా ప్రజా ప్రభుత్వంలో మహిళా పొదుపు సంఘాల మహిళలకు 63 లక్షల మందికి ఒక్కరికి రెండు చీరలు చొప్పున 1 కోటి 30 లక్షల చీరలను ఉత్పత్తి చేయించి నేతన్నలకు నిరంతరం ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా చర్యలు చేపడతామని ప్రకటించి చీరల ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఆన్నారు. ఇప్పటికీ తమ కష్టంతో చీరలను ఉత్పత్తి చేసే పవర్లూమ్ , వార్పిన్ , వైపని అనుబంధ రంగాల కార్మికులకు కూలీ నిర్ణయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఇప్పటికే దాదాపు 16 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకొని చనిపోయారని రాష్ట్రంలో చేనేత జౌళి శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గత నెల రోజుల క్రితం మొదటిసారి సిరిసిల్లకు అప్పెరల్ పార్క్ లో గార్మెంట్ యూనిట్ ప్రారంభానికి విచ్చేసి కనీసం నేతన్నల సమస్యలు తెలుసుకోలేదని ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన కుటుంబాలను పరామర్శించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నల సంక్షేమపై దృష్టి పెట్టి సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులను ఆదేశించి సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా సత్వరం సమస్యలన్నింటినీ పరిష్కరింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం , బాస శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం చేస్తుంది

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో సేకరిస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి సకాలంలోనే చెల్లింపులను జరుపుతున్నాయని అన్నారు. ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొత్త కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించి రైతుల పండించిన పంటను ఐకెపి మెప్మా ద్వారా కొనుగోలు ప్రభుత్వం చేస్తుంది అన్నారు. మండలాలు గోదాంలలో పూర్తిస్థాయిలో దాన్ని నిల్వ చేయడం జరిగిందన్నారు అప్రూవల్ పార్కులో గోదాములను తీసుకొని ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందన్నారు . రాహుల్ గాంధీ చేసిన జూడో యాత్రలో బీసీ కులగణన ప్రకటించడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రాహుల్ గాంధీ ప్రకటనను నిర్ణయాత్మకంగా తీసుకొని కులకనన్న చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి స్పీకర్ ద్వారా కేంద్రానికి ఆమోదం తెలుపడానికి పంపడం జరిగింది అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ 18 రాష్ట్రాల సీఎంలతో కులగణమా చేయాలని ధర్నా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఆలోచన తోనే బిజెపి ప్రకటన చేసిందన్నారు. కుల గణనపై చిత్తశుద్ధి బిజెపికి ఉంటే వెంటనే సర్వే నిర్వహి ంచి కుల గణనను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునురి బాలరాజు, ఆడేపు చంద్రకళ, కల్లూరి చందన, అన్నల్దాస్ బాను, వంతడుపున రాము, అడగట్ల శంకర్, నారాయణ, వెంకటేశం, బొద్దుల శ్రీనివాస్, నక్క నరసయ్య, ఎక్కల్ దేవి ఆంజనేయులు ఎండి అఫాన్ పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవనం ప్రారంభోత్సవం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవ సంఘ భవనాన్ని యాదవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. యాదవుల ఐక్యత తో ఉండి కావాల్సిన హక్కులు పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. యాదవ కులస్తులంతా ఐక్యమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని అప్పుడే సమాజంలో యాదవులకు గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ దిశగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘానికి చెందిన పలువురు నాయకులు సభ్యులు పాల్గొన్నారు. యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన దేవేందర్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు.

## జన్మదిన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

గ్గాలిపెల్లి గ్రామంలో ఆదివారం జరిగిన జన్మ దిన వేడుకలో ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మనమరాలి జన్మదిన వేడుకకు హాజరై చిన్నారికి శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పసుల వెంకటి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఎలగందుల ప్రసాద్, వెలిశాల జ్యోతి, ఆకుల వెంకన్న, కేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, స్వప్న కరుణాకర్ రెడ్డి ,పాశం రాజేందర్ రెడ్డి, ఎం నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అల్లెపు రజనీకాంత్, కొమ్ముల నర్సింగం, ఎల్లారెడ్డి, సంపత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పులి కృష్ణ, సుధగోని లక్షీ ్మనారాయణ గౌడ్, కడగండ్ల తిరుపతి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

వాణి నికేతన్ పాఠశాలలో ఆదివారం 20042005 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తూముకుంట్ల మోహన్ రెడ్డి, సార్ మల్లేశం, ప్రధానోపాధ్యాయులు తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు



అంతగిరి బాల పోచయ్య, ఎర్రోజు బ్రహ్మాచారి, చేరాల రాజు, మద్దికుంట కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మం డలవ ఖలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో పిఎంసీ నిధులు 32 లక్షలతో నిర్మించబోయే సైన్స్ ల్యాబ్ కు ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ ాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభ ుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. మండలములో పదవతరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే దీటుగా అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడానికి పాఠశాల లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు పాఠాలు వినడంతో పాటు పరిశోధనలు సైతం చేయడానికి సైన్స్ ల్యాబ్ లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడంలో గ్రామస్థులు చొరవచూపాలని పిలుపునిచ్చారు. పాఠశాలకు అవసరమైన మోలిక వసతులకు కావలసిన నిధులు మంజూరు చేయడంలో ముందుంటానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న ఎల్ఎం 11/6 కాల్వ పనులు పూర్తిచేయడానికి రూ. 3.19 కోట్లు మంజూరు అయినట్లు సూచించారు. మండలములో ఉన్న అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చరవాణి ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుండి వేచి చూస్తున్న ఎల్ఎం 11/6 కాల్వ పనులు పూర్తి అవడానికి నిధులు మంజూరు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గాలిపెల్లి గ్రామములో ఉపాధి హామీ నిధులతో నిర్మించబోయే సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటీ, రాజేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రసాద్, రజినీకాంత్, నర్సింగం, కడగండ్ల తిరుపతి, వెంకటరెడ్డి, రవి, రాజేశం, ఎంఈఓ, డిఈ, ఏఈ, ఎచ్ఎం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాపు బాగున్నావే... మాజీ ఎమ్మెల్యే పలకరింపు



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

బ్బాపు అందరూ బాగున్నారా, ఆరోగ్యం ఎలా ఉందని క్షేమ సమాచారం అడిగిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో మండుటెండలో మధ్యాహ్నం వేల మర్రి చెట్టు కింద సేద తీరుతున్న పెద్ద మనుషులతో ఆదివారం కాసేపు ముచ్చటించారు. అటుగా శుభాకార్యానికి వెళుతున్నరసమయి బాలకిషన్ ఆగి వారితో కాసేపు ముచ్చటించి వారి భాదలు అడిగి తెలుసుకున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్ళకూడదని సూచించారు. వారితో పాటు ఇల్లంతకుంట మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఉన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి..

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

మండలం సారంపల్లి గ్రామానికి చెందిన రాముల లింగయ్యకు చెందిన గేదె పిడుగుపాటుతో మృతి చెందింది. ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడగా పొలం వద్ద చెట్టుకు కట్టేసి ఉన్న గేదెపై పిడుగు పడింది. పిడుగుపాటుతో గేదె మృతి చెందడంతో రైతు లింగయ్య బోరున విలపిస్తున్నారు. రైతుకు దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగింది. గేదెను కోల్పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు..

# భారత్‌ను పాకిస్తాన్ జాతీయులు వెంటనే విడిచిపోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు**

**పెద్దపల్లిలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



భారత్‌లో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే ఈ దేశం నుంచి వెళ్ళిపోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు అన్నారు. బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షుడు పేంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడారు. గత నెలలో కాశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుంచి వెళ్ళిపోవాలని సూచించిందని, ఈ నిర్ణయం ఏప్రిల్ 27, 2025 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. పర్యాటక వీసా, వ్యాపార వీసా, ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, ఈ వీసాలతో ఉన్న వారందరిని వెళ్ళిపోవాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు సూచించిందని, ఇచ్చిన గడువు ముగిసిందని, దేశం నుంచి వెళ్ళిపోవాల్సి ఉంటుంది. ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా, పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్తాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుర్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధూకర్, అంజి, శివ, సాయి, సురేందర్, మహేష్ తదితరులున్నారు.

# వృద్ధాశ్రమంలో నవ్వుల నజరానా హాస్యవల్లరి




గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఆదివారం నవ్వుల నజరానా హాస్యవల్లరి నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా మాట్లాడుతూ కృత్రిమంగా కాసేపు నవ్వినా.. ఫీల్ గుడ్ హార్మోన్స్ బాడీలో రిలీజ్ అయ్యి.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. అని వైద్యులు సూచిస్తున్నారన్నారు. నవ్వు ప్రయోజనాలను అందరికీ తెలిపేందుకు 1998లో డాక్టర్ మదన్ కటారియా జనవరి 10న మొదటిసారిగా లాఫింగ్ యోగా పేరుతో నవ్వుల దినోత్సవం నిర్వహించారన్నారు. నేటి దైనందిన జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని తెలిపారు. అనంతరం క్లబ్ సభ్యులను కండువాలతో సత్కరించి అభినందించారు. క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, జై హింద్ తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలం

**జిఎల్‌బికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సమరశీల పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అన్నారు. జిఎల్‌బికెఎస్ రామగుండం రీజియన్ విస్తృత స్థాయి సమావేశం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో నాయకులు ఈ.రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం విలీనం తర్వాత రామగుండం రీజియన్ కూడా ఈ జనరల్ బాడీ సమావేశంలో జిఎల్‌బికెఎస్ ఉమ్మడి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల వారి హక్కుల కోసం నిస్వార్థంగా, నిజాయితీగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, జిఎల్‌బికెఎస్ అనేక ఆటుపోట్లను, ప్రభుత్వ నిర్బంధాన్ని, సింగరేణి యాజమాన్య నిరంకుశ విధానాలను ఎదుర్కొన్నదని, ఈ సంఘం నాయకులు యు.రాములు, కుమార స్వామిలతో పాటు ఎంతోమంది కార్మిక నాయకులు అమరులయ్యారని, అమరుల పోరాట స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసి నిత్యం కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, మే 20న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం రామగుండం రీజియన్, డివిజన్‌ల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా నాయకులు దుర్గం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీసులు

**ఆటోలో మర్చిపోయిన నగదు అందజేత**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ట్రాఫిక్ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజల సౌకర్యార్థంలో ట్రాఫిక్ పోలీసులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని మరోసారి నిరూపించుకున్నారు. రామగుండం నుండి గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌కు పెసరి సునీత అనే దంపతులు ఆటోలో ఆదివారం బయలుదేరి బస్టాండ్‌లో దిగారు. ఈ సమయంలో తమ డబ్బుల బ్యాగును ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి, దగ్గరలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు తమ సిబ్బందితో కలిసి సిసి కెమెరాలలో కనుగొని ఆటోలో ఉన్న 30వేల రూపాయలు డబ్బుతో ఉన్న బ్యాగును ఇప్పించారు. దీంతో బాధితులు ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్‌కు ఎంపికైన మెట్‌పల్లి క్రీడాకారిణి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణానికి చెందిన మెడి చెలిమెల సహస్ర అనే విద్యార్థిని తెలంగాణ నుంచి ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ కు మొదటిసారి ఎంపిక యినట్లు కోచ్ బండి స్వామి ఆదివారం తెలిపారు. ఇటీవల పుణెలో జరిగిన 2వ ఆర్మీ గర్ల్స్ స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో ప్రతిష్ఠాత్మక ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ లో మెట్పల్లికి చెందిన మేడిచెల్మె సహస్ర ఆర్చరీ విభాగంలో తెలంగాణ నుండి మొట్ట మొదటిసారిగా అర్హత సాధించింద న్నారు. ఈసందర్భంగా అర్చరీ క్రీడకారిని సహస్ర ను కోచ్ బండి స్వామితో పాటు,పలువురు అభినందించారు.

# పెద్దపల్లి వార్త



## ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారిని గుర్తించండి

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారిని గుర్తించి వారికే కేటాయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఆదివారం పెగడపల్లి ఓదెల మండలం కొలనురు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్ను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న అర్హులైన వారందరినీ గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని ప్రజా ప్రతినిధులకు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని ఆయన అన్నారు రెండు మూడు రోజులలో లబ్ధిదారుల పేర్లను నమోదు చేసి సంబంధిత పత్రాలను ఆయన అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజునమైన సదయ్య మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారా గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సోదర మార్కెట్ ఉపాధ్యక్షులు సబ్బని రాయమలు ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి రూ.10వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఎల్‌బినగర్‌లో నివాసముండే శశి ప్రసాద్ రెండు కిడ్నీలు చెడిపోయి బాధ పడుతుండగా, విషయం తెలుసుకున్న అంజని పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో శశి కుమార్‌కు అంజనిపుత్ర ఎస్టేట్స్ డైరెక్టర్ కుంట కుమార్, సభ్యులు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన అంజని పుత్ర ఎస్టేట్స్‌కు ఈ సందర్భంగా బాధితుడు శశి కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి పెద్దపల్లి నియోజక వర్గ పరిశీలకులుగా నిమ్మకాయల ఏడుకొండలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, వార్డు, మండల, పట్టణ, డివిజన్‌ల కమిటీ ఏర్పాటుకై పెద్దపల్లి నియోజక వర్గానికి పరిశీలకులుగా నిమ్మకాయల ఏడుకొండలును నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ, తనను నియమించినందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నర్సింహులు, పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ గౌడ్, జాతీయ నాయకులు టిటిడి మెంబెర్ నన్నూరి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కంబంపాటి రాంమోహన్ రావు, టిఎన్‌టియుసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంకె బోస్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఏడుకొండలు అన్నారు.

# యావత్ ప్రపంచం మోదీ తెగువ,పట్టుదలను చూడబోతోంది

**22న కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





పెహల్ గాం" ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ దేశ ప్రజలంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న కమిట్ మెంట్, తెగువ, ధైర్య సాహసాలు అతి త్వరలోనే యావత్ ప్రపంచం చూడబోతోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 22న కరీంనగర్ లో కనీవినీ ఎరగని రీతిలో 'హిందూ ఏక్తా యాత్ర'ను నిర్వహించ బోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే హిందూ ఏక్తా యాత్రలకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలవబోతోందన్నారు. ఆదివారం కరీంనగర్ రేకుర్తి లోని మహాలక్ష్మీ గార్డెన్ లో హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ప్రతి ఏటా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కోసం ప్రపంచంలోని హిందువులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విదేశాల్లో ఉండే హిందువులు సైతం ఆరోజు యాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెబుతారు. హిందూ ఏక్తా యాత్ర తరువాత కరీంనగర్ లో చాలా మేరకు బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాదీలు ఆగిపోయాయి. ఒక దేశంతో యుద్ధం చేయాలంటే అనేక పర్యవసానాలు ఎదురవుతాయి. అన్నీ బేరీజు వేసుకున్న తరువాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ అదే పనిలో ఉన్నారు. యావత్ దేశ ప్రజలంతా సగర్వంగా గల్లా ఎగిరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరు విషయంలో మోదీ తెగువ, పట్టుదల, పోరాట పటిమను కూడా యావత్ ప్రపంచానికి తెలిసి రాబోతోంది. దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి బాంబు పేలుళ్లు, కాల్పులకు పాల్పడుతున్నారనే ఇక్కడున్న కొంత మంది సహకారం ఉంటేనే సాధ్యమైతుంది. లుంబినీ పార్క్, దిల్ సుఖ్ నగర్, గోకుల్ చాట్ బాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పాల్పడ్డారంటే ఇక్కడున్న కొందరు సహకరించడంవల్లే జరిగింది. జగిత్యాల, కోరుట్ల పీఎఫ్ఐకి అడ్డాగా మారాయి. బహిరంగంగా పీఎఫ్ఐ కార్డులుతో ర్యాలీలు నిర్వహించినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు కనీసం కేసులు కూడా పెట్టలేదు. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లో హిందువులంతా ఏకమయ్యారని, దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లలో వణుకు మొదలైందన్నారు.

# దీక్షకు,సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

**-సగరుల సమస్యల పరిష్కారానికి కృషి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



భగీరథ మహర్షి మహా జ్ఞాని,పరోపకారానికి పెట్టింది పేరని.. దీక్షకు సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం ఆధ్వర్యంలో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతినీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారన్నారు. సగర కులస్తుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని తద్వారా అనుకున్న పనిని సాధించి నిరూపించాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, మోనిక సగర మాట్లాడుతూ సగర భగీరథ మహర్షి చరిత్రను వివరించారు. మహనీయుని స్మరణలో అందరూ ఉండాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేయడంపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి సంపూర్ణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్యాంసుందర్, సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, నాయకులు కొల్లూరి బుచ్చయ్య, కుర్మిండ్ల మనుసుకేష్, మహిళా నాయకులు కట్ట విజయ, గుంటి భాగ్య, కట్ట రాజమ్మ, కట్ట వసంత, కట్ట సరమ్మ, కట్ట లత, కట్ట ఈశ్వర, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరులో బీభత్సమైన గాలి..

**-విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు**

**-కరెంటు లేక రాత్రి వేళలో ఇబ్బందులు పడ్డ ప్రజలు..**

మానకొండూర్. ప్రభాతవార్త :

మండలంలో పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం బీభత్సమైన గాలితో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వరి పంట నేల పాలయ్యింది. పలు గ్రామాల్లో కరెంటు లేక రాత్రికి వేలలో చీకట్లోనే ప్రజలు ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. బీభత్సమైన ఖాళీ ఉరుముల మెరుపులతో గాలి రావడంతో వెల్ది గ్రామంలో ఎడ్ల కృష్ణకు చెందిన రేకుల షెడ్డు పైకప్పు భాగం పూర్తిగా లేచిపోయింది. అలాగే గ్రామంలో మూడు స్తంభాలు విరిగిపడడంతో ఎస్సీ కాలనీలో రాత్రివేళ కరెంటు లేక కాలనీ ప్రజలు ఉండవలసిన దుస్థితి ఏర్పడింది. కాలనీ ప్రజల సమస్యలపై గ్రామ లైన్ ఇన్స్పెక్టర్కు గ్రామస్తులు ఫోన్ చేస్తే నిరక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీనారాయణ రాత్రి వేళలో గ్రామానికి విచ్చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని గ్రామస్తులు సహకరించాలని కోరారు.





# నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

**- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు ..ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష

**-పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**

**-పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగిన నీట్ (యుజి) పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన పటిష్టమైన బందోబస్తు , ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఈ 7 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్, పెట్రోలింగ్, ఎస్కార్ట్ టీములు, స్పెషల్ యాక్షన్ టీములు , ఫుట్ పెట్రోలింగ్‌తో సహా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, సిబ్బంది పనితీరును కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడటానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

మేడిపెల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని దొనకంటి వేణుగోపాల్ రావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గత కొద్ది నెలల క్రితం వేణు గోపాల్రావు అల్లుడు ఎన్నమనేని సూజన్ కుమార్ రోడ్డు ప్రమాదం మరణించాడు. ఆమె వెంట మండల బిఆరెస్ నాయకులతో పాటు జగిత్యాల్ నియోజకవర్గ కన్వీనర్ రాజేంద్ర రావు, ఉద్దినేని వెంకటేశ్వరరావు, జాగృతి మండల్ల కన్వీనర్ బొంగోని మల్లేష్ గౌడ్, కడతల వెంకటేష్,



# అపరేషన్ కగార్ పేరుతో.. ఆదివాసీ గుడాలను తగలబెడుతున్నది..

## కాల్పులు విరమించి.. చర్చలు జరపండి.. ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

గత కొంత కాలం నుండి అపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులతో పాటు ఆదివాసీ ప్రజలను మధ్యపెట్టి వారి గుడాలను తగలపెట్టి, వారిని హతమారుస్తున్నారని, అపరేషన్ కగార్ పేరుతో అడవంతా పోలీసు క్యాంపులతో నిండిపోయిందని, వేలాది మంది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో అడవి అణువణును శోదిస్తుందని ఆలయ పౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రజతోత్సవ సభలో లక్షలాది మంది ప్రజల సాక్షిగా వేదికపై నుండి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోను ఒక కదలిక ప్రారంభమైందని, కేంద్ర మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు.. అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలుస్తుందన్నారు. మావోయిస్టులు ఈ భారతావని బిడ్డలే.. మన సొదరి, సొదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు మనకు మధ్య ఉన్నది కేవలం సిద్దాంత వైరుధ్యమే.. అది శాంతి భద్రతల సమస్య కాదని, ఒక రాజకీయ ఉద్యమం దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణమన్నారు. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు కోసం ఒక వర్గం చెందిన నేతలు సాయుద పొరాటం చేస్తుంది. బిర్సాముండా, కొమురంభీంల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైన దండకారణ్యమంతటికి విస్తరించలేదని, అందుకు ప్రధాన కారణం దండకారుణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ ఆడబిడ్డలకు అలంబనగా నిలుస్తున్న మావోయిస్టులన్నారు. ఖనిజ సంపద దొపిడికి ఏ అడ్డులేకుండా చేసుకునేందుకు కార్పోరేట్ శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయన్నారు. కాంగ్రెస్ హాయాంలో 90వ దశకంలో జన జాగరణ్



పేరిట మొదలైన ఊచకోత, ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందిందన్నారు. అపరేషన్ కగార్ పేరిట కేనరద ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించిందని ఆలయ ఫౌండేషన్ గాదె గుణసాగర్ తెలిపారు. రూపమేదైన వాటి లక్ష్యం ఒకటేనని, మైనింగ్ విస్తరింత.. అడవి పొత్తిళ్ల నుండి ఆదివాసీల తరిమివేత, మావోయిస్టుల ఏరివేత, ఇప్పుడు విశ్వరూపం దాల్చిందన్నారు. కార్పోరేట్ శక్తుల కోసం సాగిస్తున్న అపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇపనపటికే పలుమార్లు ప్రకటించారని ఆయన గుర్తు చేసారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం సైతం గళం విప్పుతున్నదన్నారు. తాజాగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటనతో రాజకీయ వర్గాల్లోను కదలిక వచ్చిందన్నారు. అయిన్పటికి కేంద్రం మాత్రం శాంతి చర్చల ఊసే ఎత్తడం లేదనాననరు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌరసమాజం కూడా డిమాండ్ చేయాలని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ పేర్కొన్నారు. ఆదివాసీ అంతం, మావోయిస్టుల ఏరివేత అనంతరం దండకారణ్యంలో ప్రకృతి వినాశనమేనన్నారు. భూగర్బజలాల పెంపులోను ఈ పర్వతశ్రేణులే కీలకమన్నారు. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదేంటని ఆయన ప్రశ్నించారు. అమెజాన్ అడవిని నాశనం చేసుకుని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం మనందరికి ఓ సజీవ సాక్షంగా ఉందన్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరినరత చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైందన్నారు. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతుందని, ఇప్పుడు శాంతి కోసమే కాదు.. భవిష్యత్తు తరాల భద్రత కోసం గళం విప్పాలన్నారు. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవిబిడ్డల పొరాటానికి బాసటగా నిలవాలని గుణసాగర్ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

బౌద్ధ మత స్థాపకుడు గౌతమ బుద్ధుని 2569వ జయంతిని ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది.



ఈ సందర్భంగా ఛలో బుద్ధగయ వడకాపూర్ దూళికట్ట లో నిర్వహించు బుద్ధుని జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సందేల వెంకన్న ఆవిష్కరించారు. ఈనెల 20న జరిగే బుద్ధ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, కామెర లక్ష్మణ్, నాగెల్లి చంద్రారెడ్డి, సొల్లు బాబు, ఇల్లందుల సమ్మయ్య, కట్కూరి రాజేందర్, రామ్ రాజేశ్వర్, రాజేష్, తునికి సమ్మయ్య, మల్లయ్య, మల్లికార్జున్, అచ్యుత్, సమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో ఆదివారం రాహుల్ - కార్తీక ల వివాహం జరుగగా పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. మాదాసు మొగిలి - పుష్పలీల తనయుడు ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థి నాయకుడు, మాల విద్యార్థి విభాగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ మాదాసు రాహుల్ - కార్తీక వివాహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కొడుకు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మందల భాస్కర్, దామల్ల సారయ్య, నాగం కుమార్ స్వామి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ధ్వజస్తంభ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఆహ్వానం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని పాతవాడలో ఈనెల 23 న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే ధ్వజ స్తంభ ప్రతిష్ఠకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్ ను దేవాలయ ధర్మకర్తల మండలి ఆహ్వానించారు. ఆదివారం కరీంనగర్ లోని మంత్రి స్వగృహంలో ధర్మకర్తల మండలి వెళ్లి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి సైతం హాజరవుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్, ఆలయ అర్చకులు చెరుకుపల్లి శ్రీధరాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు అరుణ్, శ్రావణ్ కుమార్, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త



# ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుకు బాసటగా నిలిచిన..

## రూరల్ డెపాలప్‌మెంట్ సర్వీసు సోసైటి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన బోరాల రాజేందర్ అనే కౌలు రైతు అప్పులబాధతో కౌలు తీసుకున్న భూమిలో పత్తిసాగు చేసాడు. పంట దిగుబడి రాకపోవడం వల్ల 10లక్షల అప్పు అయిందని, తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి గత కొంత కాలం క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రాజేందర్‌కు ఒక కూతురు, కొడుకు ఉన్నారని, అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్యం వేదిక తరుపున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సోసైటి వారిని సంప్రదించగా వారి కుటుంబానికి 40వేల విలువ చేసే బర్రె కొని ఇచ్చినట్లు రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండాల్ రెడ్డి, ముక్క ఐలయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయంరాక, తెచ్చిన అప్పుడు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 194జివోల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు 6లక్షల నష్టపరిహారం చెల్లించాలని, రైతు ఆత్మహత్య కఉటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి, అర్హులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలి

## -- ఏడిఏ సునీత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకూ 11 అంకెల యూనిక్ ఫార్మర్ ఐడి (గుర్తింపు సంఖ్య)ను అందించనున్నట్టు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సునీత తెలిపారు. హుజురాబాద్ పట్టణంలోని సహాయ వ్యవసాయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలను భవిష్యత్తులో పొందాలంటే ఈ ఫార్మర్ ఐడి తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. మే 5 నుంచి గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లోనే నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నారు. భూమి ఉన్న ప్రతి రైతు, తన భూమికి సంబంధించిన వివరాలతో సహా ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌ను తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారులను, సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, ఈ ఫార్మర్ ఐడి రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, రుణ మాఫీతో సంబంధం లేకుండా ఉంటుందని స్పష్టం చేశారు

# భగీరథుడి అడుగు జాడల్లో నడవాలి

## -- జిల్లా అధ్యక్షుడు

*వీణవంక, ప్రభాత వార్త:*

సగరులు భగీరథుడి అడుగు జాడల్లో నడవాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరాముల పేట, కొత్తపల్లి, రెడ్డిపల్లి, వల్బాపూర్ గ్రామాల్లో సగరులల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సగరులు భగీరథుడి వలె కఠోర శ్రమ చేస్తున్నారని, ఇప్పుడిప్పుడే ప్రభుత్వం నుండి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ప్రసాద్, మండల అధ్యక్షుడు గుంటి అశోక్, కోశాధికారి కుమార స్వామి, నాయకులు దేవునూరి రాజేందర్, గుంటి రాజయ్య, గుంటి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

**-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి**

**పెద్దారపు రమేష్**

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త

బిజెపి మోడి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించే దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఆదివారం ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెందుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై



ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడి పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు, నాగెల్లి కొంరయ్య, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మాసుక్, ఏఐఎఫ్టిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మపెల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపెల్లి ప్రభుత్వ పాఠశాలలో 2004-05కు సంబంధించిన పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన నాటి ప్రధానోపాధ్యాయులు అప్పారావు హాజరై మాట్లాడారు. 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో ఉన్న అనుబంధాలను తీపి గుర్తులను నెమరేసుకున్నారు. కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలను జీవితంలో మరిచిపోలేనని ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరారని అన్నారు. మీ పిల్లలను కూడా ఉన్నత చదువుల చదివిపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం పూర్వపు విద్యార్థులు అందరూ తమ యొక్క తీపి గుర్తులను అనుభవాలను అందరితో కలిసి పంచుకున్నారు. అనంతరం విద్యార్థులంతా కలిసి ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు మల్లికార్జున్, వీరయ్య, శంకర్ బాయ్, మదన్ మోహన్‌లతో పాటు పూర్వపు విద్యార్థులు ఉన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుంటే మే7 నుండి సమ్మె చేస్తాం

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుండి నిరవధిక సమ్మె చేయబోతున్నట్లు నర్సంపేట డిపో జేఏసీ నాయకులు కొలిశెట్టి రంగయ్య, గొలనకొండ వేణు, వేముల రవి, జీకే స్వామి, లడె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో అద్దె బస్సు డ్రైవర్లతో కలిసి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను డిపో ప్రధాన ద్వారం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించామన్నారు. మహాలక్ష్మి పథకము విజయవంతం చేశామని, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న కూడా ప్రభుత్వానికి పేరు ప్రతిష్టాలు తీసుకొని వచ్చామన్నారు. మావి గొంతెమ్మ కోర్కెలు కాదని న్యాయమైన డిమాండ్లని అన్నారు. అందులో 90శాతం ఆర్థికపరమైన అంశాలు కాదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 2021 పీఆర్సీ 2025 పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్యా, రాజు, కొమ్మాలు, బీడీ, రాజు, యుజేస్వర్, కొమురయ్య, సురేందర్, సునీత, సుమీల, నరేష్, సంతోష్, ప్రకాష్ అద్దె బస్సు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త

1976-77కు సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నెక్కొండలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని గురువులను సన్మానించారు. 49 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం అమోఘం. నాటి గురువు రాజయ్యని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇనుగల తమ వెంకట్ రెడ్డి, దోణికెన రాజేందర్, గుడిపూడి నవీన్ రావు, గర్నెపల్లి ప్రతాపరెడ్డి, దుర్గా స్వామి, వసంత కుమారి, ఉమాదేవి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త




ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని నర్సంపేట పురపాలక కమీషనర్ నాగరాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి శిబిరం 3వ రోజు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు అనే అంశాలపై మరియు సాంస్కృతిక భాగంలో భాగంగా నృత్యాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి విచ్చేసిన నర్సంపేట టౌన్ సిఐ రఘుపతి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలలో మూఢనమ్మకాలపై చేతబడులపై ఇతర సామాజిక అంశాలపై చైతన్యం కలిగించడంలో ఎంతో ముందుంది అన్నారు. ప్రతి పౌరుడు ఇలాంటి సామాజిక రుగ్మతలపై పోరాడే జెవివి లాంటి సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తే సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి ఆలోచనతో కూడిన మాటలను వ్యక్తపరుస్తూ లక్ష్యాన్ని చేదించాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన నర్సంపేట పురపాలక కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఏ రంగంలోనైనా ధైర్యంగా అడుగు వేయాలన్నారు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు, జెవివి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్, జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు పెండెం భాస్కర్, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, పత్రికా విలేకరి ఆనందరావు, గిరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త



బిజెపి మండల కమిటీని ఎంపిక చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అన్నారు. మండల ఉపాధ్యక్షులుగా గుర్రపు నరేష్, సింగిరెడ్డి యాదగిరి, బత్తిని కుమారస్వామి, భూక్య మైబూ, ప్రధాన కార్యదర్శులుగా గుగులోతు తిరుపతి, ఈర్ల నాగరాజు, కార్యదర్శులుగా బూర కృష్ణగౌడ్, మర్రి నాగరాజు, గుంలపుల రాజు, పున్నం కృష్ణమూర్తి, కోశాధికారిగా మురికి మనోహర్‌రావు, 23మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. బిజెపి వరంగల్ జిల్లా నర్సంపేట ఇయోజకవర్గంలోని సంఘటన సంరక్షన పర్వ్‌లో భాగంగా జిల్లా అధ్యక్షులు గంట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపుల రాణాప్రతాప్‌రెడ్డి, సూచనల మేరకు మండల కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రతి మండల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హమాలి కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త




హమాలి కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఆదివారం నర్సంపేటలోని సివిల్ సప్లై హమాలీ గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షులు కొత్తగట్టు నరసింగం తెలంగాణ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మే 11వ రోజు ఉదయం 11గంటలకి ఏనుమాముల మార్కెట్ ప్రాంగణం యందు ఏర్పాటు చేసిన తెలంగాణ సివిల్ సప్లై హమాలీ కార్మికుల జిల్లా మహాసభలకు ప్రతి కార్మికుడు యూనిఫామ్‌తో పూర్తి బాధ్యతగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొత్తగట్టు నరసింగం, బక్కెర కిషోర్, ముద్రబోయిన మహేందర్, మిట్టపల్లి మహేందర్, గండమల్ల యాగస్వామి, ఇప్పటి కుమారస్వామి, కావటి మల్లయ్య, రాయరాకుల సతీష్, తుప్పటి వీరస్వామి, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఎల్లబోయిన శ్రీను, హనుమకొండ యశోద పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కబడ్డీ క్రీడాకారుడు

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మృతిచెందిన మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు ఉదయ్‌కుమార్(25) కుటుంబాన్ని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి రాంరెడ్డి ఆదివారం పరామర్శించారు. నాచినపల్లి స్వగ్రామంలోని ఉదయ్‌కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉదయ్‌కుమార్ జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడల్లో రాణించడంతో ఈ ప్రాంతానికి వన్నెతెచ్చాడు. మంచి భవిష్యత్ గల క్రీడాకారుడిగా పేరుగాంచిన ఉదయ్‌కుమార్ మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో జాయింట్ సెక్రటరి మల్లికార్జున్, కబడ్డి మండల చైర్మన్ పుప్పాల ఎల్లన్న, వైస్ ప్రెసిడెంట్ నర్ల గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## అధిక లోడుతో రోడ్డుపై జారిపడ్డ ధాన్యం బస్తాలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని తూర్పు వాడ వద్ద ఆదివారం ఉదయం ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైసుమిల్లుకు లారీలో తరలిస్తున్న ధాన్యం బస్తాలు జారిపడ్డాయి, అధిక మొత్తంలో ధాన్యం బస్తాలను తరలించడం వల్ల లారి నుండి కింద పడ్డట్లు స్థానికుల ద్వారా తెలిసింది, ఇలా రెండు లారీలలో వెళ్తున్న వరి ధాన్యం బస్తాలు జారిపడటంతో, రోడ్డుపై రవాణా నిలిచిపోగా, ధాన్యం బస్తాలు పగిలిపోగా వెంటనే వాటిని హమాలీ లతోతిరిగి సరిచేసి తరలించారు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీనివాస్ కు మే డే సందర్భంగా రాష్ట్ర శ్రామిక శక్తి అవార్డ్ అందుకోగ ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దారా రాంబాబు మెమోరియల్ రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీలు ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాముల రామిరెడ్డి ప్రారం భించారు. దారా రాంబాబు సంస్మరణసభ సీనియర్ క్రీడా కారుడు దొంతగాని రాజారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా సిఐ జి.చరమందరాజు మాట్లాడుతూ చనిపోయిన స్నేహితుడి జ్ఞాపకార్థం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదు వుతో పాటు క్రీడలలో రాణించి శారీరక ధారుడ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. క్రీడాకారులకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సైతం కల్పించడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,క్రీడాకారులు బొప్పని వెంకటేశ్వర్లు,గొంగటి మధుసూదన్‌రెడ్డి, మాబాషా, బెల్లంకొండ ఉపేందర్,క్రికెట్ కోచ్ ఖాజా,పండ్ల హుస్సేన్‌గౌడ్,బెల్లంకొండ అమర్,మోహన్‌బాబు,దేవిశెట్టి రవి,గొల్లగోపు నవీన్,గణపతిరాజు,కర్నె కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అంబేడ్కర్ సంఘ సభ్యుల సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు ఆదివారం సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన చెలిమెల జశ్వంత్ (546), వయ్యావుల వైష్ణవి (530), కీర్తి శ్రీరామ్ (529)విద్యార్థులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏకాగ్రత, పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇష్టంగా చదివితే చదువుల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు నరేష్, సభ్యులు జనగాం శ్రీనివాస్, శనిగరం అనిల్, చిట్యాల సంజీత్, శ్రావణపెల్లి జాన్, బంగారి రమేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి చర్చలు జరపాలి

గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:

శాంతి చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని, మావోయిస్టులపై కొనసాగుతున్న కాల్పులను తక్షణమే నిలిపివేయాలని గట్టుప్పల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ మాటలు చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలిదేనని,అయితే కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్లద్వారా మావోయిస్టులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

## విద్యార్థుల అడ్మిషన్లకై పోలాసాలో పర్యటించిన ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపకులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల కేంద్రం లోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జగిత్యాల అధ్యాపకులు కళాశాల క్యాచ్మెంట్ ఏరియా లోని పోలాస గ్రామంలో ఇటీవల పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో తమ కళాశాల లో చేర్పించాలని జనరల్ కోర్సుల్లో ఎంపీసీ బైపిసి సిఇసి సీఈసీ ఒకేషనల్ విభాగంలో ఫిషరీస్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ టెక్నీషియన్ అండ్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సుల గురించి వివరించడం జరిగింది అలాగే ప్రభుత్వ కళాశాల లో అనుభవజ్ఞులు అయిన అధ్యాపకుల బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు స్కాలర్షిప్ లైబ్రరీ లాబొరేటరీ మొదలైన వసతుల గూర్చి చెబుతూ పూర్వ విద్యార్థుల సక్సెస్ స్టోరీస్ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దాసరి నాగభూషణం లెక్చరర్స్ శ్రీహరి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన కొడిత్యాల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి . వారి వెంట జెల్ల రవీందర్, షేక్ సిరాజ్, కొండ నాగేంద్ర, కొండ వేణుగోపాల్,చంటి ప్రశాంత్, షేక్ ఇమాన్ మన నేస్తం సభ్యులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి మరియు రాష్ట్ర ప్రథమ ఆర్థిక సంఘం అధ్యక్షులు జి. రాజేశం గౌడ్ మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఒక గ్రంథావిష్కరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా, హరీశ్ రావు రాష్ట్ర అభివృద్ధిలో మరియు ప్రజాసేవలో చూపుతున్న కృషిని జి. రాజేశం గౌడ్ ప్రశంసించారు. ఉభయ నేతలు సుదీర్ఘకాలం నుండి ఉన్న తమ సంబంధాలను గుర్తుచేసుకున్నారు రాష్ట్ర అభివృద్ధికి కలసి పనిచేయాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు మరియు మద్దతుదారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ ఎంఈఓ గూడూరి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్,రంగు మహేష్,తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త




## దేశాయిపేటలో శివలింగం, నంది విగ్రహాలు లభ్యం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని దేశాయిపేట గ్రామ చెరువు దగ్గర ఆదివారం నంది ,శివలింగం విగ్రహాలు లభ్యమయ్యాయి. విషయం తెలిసిన గ్రామస్తులు విగ్రహాల దగ్గర కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. విగ్రహాలు లభ్యమైన చోటనే శివాలయం నిర్మించాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేయగా పూజారులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని మరి కొందరు అన్నారు. ఆలయ నిర్మాణానికి వేరే స్థలం తీసుకొని విగ్రహాలు ప్రతిష్ఠించాలని గ్రామంలోని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, తాజా మాజీ ఉపసర్పంచ్ సింగిరెడ్డి వెంకట్ రాం రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రవీందర్, పెరుమాండ్ల వీరేశం గౌడ్, కనకం శ్రీనివాస్, పాకాల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బాబు, , దుబ్బాక మల్లేశం, కాశపాక గంగ స్వామి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, వల్లకొండ కొమురయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 45వ సారి రక్త దానం చేసిన మునిగాల సుధాకర్ గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, 45వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు., ఈ మేరకు కరీంనగర్లోని ఓ ప్రవేటు ఆసుపత్రి లో డెలివరీ కోసం అత్యవసర సమయములో ఒక మహిళకి తన ఓ పాస్టివ్ రక్తాన్ని 45 వ సారి దానం చేసారు. ఈ రక్త దాన కార్యక్రమం లో సోషల్ ఆక్టివేటీస్ గొల్లపెల్లి నరేష్, రక్తదాత గాలిపెల్లి కుమార్ పాల్గొని సుధాకర్ గౌడ్ ని అభినందించారు.గత 24సం" ల గా అత్యవసర సమయంలో రక్త దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడుతున్నందుకు చాలా సంతోషకరం అని సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని మునిగాల సుధాకర్ గౌడ్ కోరారు.

## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ

చొప్పదండి ప్రభాతవార్త.




చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని గోవులకు పలువురు భక్తులు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన కత్తెర్ల లావణ్య రామన్న దంపతులు దయ్యాల వినోద సంతోష్ దంపతులు ట్రాక్టర్ గడ్డి కట్టలను వితరణగా అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి దాతలకు ఆశీర్వచనాలను అందజేశారు గోవులకు ఆహారాన్ని అందించిన కుటుంబాలకు మంచి జరుగుతుందని తెలిపారు ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి ఆలయ గోవులకు గడ్డి కట్టలను అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ గోవుల సంరక్షకులు కైరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్‌లో ముగిసిన చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

**-ప్రత్యేక ఆకర్షణతో అలరించిన రావణ బ్రహ్మ పాత్రధారి సావనపల్లి శ్రీనివాస్**

చందుర్తి,మే04: ప్రభాతవార్త:





చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ఆదివారం రాత్రి వైభవంగా ముగిసింది. అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తూ సిరిసిల్ల జిల్లా కళాకారుల బృందంచే నాటక ప్రదర్శన నిర్వహించారు. విలక్షణ నాటక ప్రదర్శనతో అలరించిన ప్రముఖ కళాకారులు బొడ్డు రాములు శ్రీరాముడి వేషధారణ పాత్ర తో ఆకట్టుకోగా సీత దేవీ పాత్రలో శ్రీనివాస్, హనుమంతుడి పాత్రలో ఎర్ర దేవరాజు, లక్ష్మణుడి పాత్రలో అనంతరెడ్డి, వాలి సూర్యన శంకర్‌తో పాటు కళాబృందం నాటక ప్రదర్శన గ్రామస్తులను కనువిందు చేసింది. చివరి రోజు నిర్వహించిన కళా ప్రదర్శనను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు సైతం తరలివచ్చారు. కనుమరుగైన కళలకు గత కొంతకాలంగా జీవం పోస్తున్న కలబృందాని గ్రామస్తులు పలువురు రాజకీయ ప్రముఖులు అభినందించారు. రావణ బ్రహ్మగా ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్‌రామాయణ మహా ఘటంలో కీలక భూమిక తో రావణాసురుని పాత్రతో ఆర్టీసీ ఉద్యోగి సామనపల్లి శ్రీనివాస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మూడు రోజులుగా తన నటన ప్రదర్శనతో ఎంతగానో ఆకట్టుకొని పాత్రకు జీవం పోశాడని వీక్షకులు కొనియాడారు, ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ కళా రంగంలో రాణిస్తున్న శ్రీనివాస్ ను తోటి ఉద్యోగులు అభినందించారు.

వేములవాడ వార్త

# మల్యాలలో పూర్వ విద్యార్థుల సమావేశం

చందుర్తి మే 4 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో 2000–2001 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పోతులూరి చారి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, లింగయ్య, ఆంజనేయులు పూర్వ విద్యార్థులు ఎల్లా నరేష్, తిరుపతి, లక్ష్మ నర్సయ్య, మమత, వనిత తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న బిజెపి నాయకులు

చందుర్తి మే 4 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం బిజెపి నాయకులు పాల్గొన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో పెరుక రంజిత్, గుడిపెల్లి హరీష్, మారుపాక మహేష్ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు గుడిపల్లి తిరుపతి, జంగిలి లక్ష్మ నర్సయ్య, జంగిలి శ్రీనివాస్, జంగిలి ప్రశాంత్, జంగలి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఎస్టిసి కోర్టు ఉత్తర్వులు అమలు చేయని అధికారులు

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

1/70 చట్టాన్ని ఉల్లంఘించి భూ కబ్జా చేసిన గిరిజనేతరురాలికి వత్తాసు పలుకుతూ అధికారులు అండగా నిలబడుతున్నారనిఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శమంతకమణి అన్నారు. ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం రెవెన్యూ సర్వే నెంబరు 209లో అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతర మహిళా తనకున్న పలుకుబడితో ఏజెన్సీలో గల చట్టాలకు విరుద్ధంగా 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ఏదేచ్ఛగా భూ కబ్జా చేసి ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నదన్నారు. ఇప్పటికే ఆమె చేసిన భూకబ్జా మీద స్థానిక ఐ.టి.డి.ఏ ఎస్టిసి కోర్టు నందు ఆమెను అట్టి భూమి నుండి ఖాళీ చేయించమని ఆమెకు వ్యతిరేకంగా తీర్పు 2021లో వచ్చినప్పటికీ స్థానిక తహసిల్దార్ అట్టి కోర్టు ఉత్తర్వులను దిక్కరిస్తూ గిరిజనేతర మహిళపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పైగా ఇట్టి మహిళ స్థానికంగా పక్కన ఉన్నటువంటి ఆదివాసి మహిళలపై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్లో అధికారులను మచ్చిక చేసుకుని ఇరవైకి పైగా అక్రమ కేసులు పెట్టించి వేధింపులకు గురి చేస్తున్నదన్నారు. స్థానిక అధికారులు కూడా చట్ట వ్యతిరేకంగా భూ కబ్జాకు పాల్పడిన సదరు గిరిజనేతర మహిళపై కాకుండా చట్టం ద్వారా హక్కులు సంక్రమించిన గిరిజనులపై అక్రమ కేసులు పెడుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ దొంగతనాల కేసులు, బైండోవర్ కేసులు పెడుతూ వేధిస్తున్నారని అన్నారు. అధికారులు చట్టం ప్రకారం పనిచేసి కబ్జా చేసిన మహిళను మా ప్రాంతం నుండి ఖాళీ చేయిస్తే మాకు ఆమెతో ఎలాంటి ఘర్షణ ఉండదు కదా అని అధికారులను నిలదీస్తే ఐ.టీ.డీ.ఏ పిఓ కల్పించుకొని గిరిజనేతర మహిళ జోలికి మీరు వెళ్ళకూడదు వెళితే మీ మీద కేసులు పెట్టే హక్కు పోలీసులకు ఉందని ఒక ఐఏఎస్ అధికారిగా మాట్లాడటం ఏమిటని అన్నారు. అలాగే ఐ.టీ.డీ.ఏ ఎస్.డి. సి కోర్ట్ ఉత్తర్వులను అమలు చేయమని ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని బుట్ట దాఖలు చేస్తూ మా చట్టాలను అమలు చేయకుండా మాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ మెజిస్ట్రేట

# రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నేటి నుండి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని రైతులు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు శాస్త్రవేత్తల సమీపం చేయడం ద్వారా నూతన పరిశోధనలను అందించడానికి ఖిరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలుఖి కార్యక్రమాన్ని రేపు వివిధ గ్రామాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, వారిని నూతన పద్ధతుల్లో సాగు చేయడానికి ప్రోత్సహించనుంది. ఈ సందర్భంగా, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ అనుభవాన్ని పంచుకుని, పంటల పనితీరు, నేల రసాయనాలు, నీటి వినియోగం, మరియు ఇతర కీలక అంశాలపై రైతులకు సూచనలు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు తాజా శాస్త్రీయ పద్ధతులు తెలుసుకుని వాటిని అనుసరించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చు. రైతుల అభివృద్ధికి ఇది విశేషంగా ఉపయోగపడనుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూమిలో ఎక్కువ పంటలు పండించేందుకు నూతన మార్గాలను అన్వేషించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది రైతు ప్రగతికి నూతన దిశను సూచించే గొప్ప అవకాశంగా నిలుస్తుందని ఆశిస్తున్నాం!ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం వివిధ గ్రామాలలో శాత్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు రైతుల తో సమావేశం కావడానికి రావడం జరుగుతుంది కావున రైతులు గమనించి సమావేశాన్ని విజయవంతం చేయగలరు

# కొనగోలు కేంద్రాల్లో.. ధాన్యం బస్తాలు మాయం

చిన్నగూడూరు,మే4,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రంలో బస్తాలు మాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రైతు బానోత్ వీరన్న ఐకెపిలో ధాన్యం పొయగా 22రోజుల తర్వాత ఏప్రిల్ 25న ధాన్యం కాంటా అయింది. కాంటా కాగా 116బస్తాలకు హమాలీ చార్జీ కూడా రైతు చెల్లించాడు. ఇక్కడివరకు బాగానే ఉంది. ధాన్యం బస్తాలు మిల్లుకు వెళ్లేరోజు 116బస్తాలకు రవాణాచార్జి కింద అయ్యే బస్తాకు రూ.2చొప్పున కూడా లారీ డ్రైవర్‌కి ఇచ్చినట్లు చెప్పడం జరిగింది. ధాన్యం బస్తాలు రైస్‌మిల్లులో దిగిన తర్వాత ట్రక్‌షీట్ ఐకెపి కొనుగోలుదారులకు రాగా నిర్వహకులు రైతుకు ఫోన్ చేసి 95బస్తాలకు ఓటిపి చెప్పాలని అడగగా రైతు ఒక్కసారిగా అవాక్కయ్యాడు. నా బస్తాలు మొత్తం 116బస్తాలు అని చెప్పగా నిర్వహకుడు చిన్నగూడూరు కొనుగోలుదారులతో మాట్లాడాలని చెప్పగా రైతు చిన్నగూడూరు ఐకెపి నిర్వహకులను సంప్రదించగా నిర్వహకులు నీ బస్తాలు 95బస్తాలు అని చెప్పగా ఉదయం రైతు కొనుగోలు కేంద్రం దగ్గరికి వచ్చి హమాలీ రాసుకునే రోజువారి బుక్ చూపించినా సెంటర్ నిర్వహకులు 95బస్తాలే అని చెప్పడంతో రైతు తోటి రైతులతో కలసి ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వహకులను నిలదీయడం జరిగింది. దాన్యం బస్తాల మాయంపై ఐకెపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవకతవకలపై నిగ్గు తేల్చి మాయమైన నా దాన్యం 21బస్తాలు తిరిగి ఇప్పించాలని రైతు వేడుకుంటున్నాడు.

# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ప్రభుత్వ విప్ అమ్మవారికి ప్రత్యేక పూజలు

చందుర్తి మే 4 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు, ముదిరాజు కుల సంఘ సభ్యులు పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు, అనంతరం ఎమ్మెల్యేను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు గొట్టె ప్రభాకర్, అవారి మనోహర్, భీమ్ రాజు కనకరాజు, లక్ష్మణరావు, ముద్దల్ల తిరుపతి, ఎల్ల దశరథం, పర్శరాములు, భూమయ్య, యెల్ల నరేష్, దేవరాజు, రాజు, కొమరయ్య, శ్రీనివాస్, సురేష్, నరేష్, అవారి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం దేశానికే ఆదర్శం

**చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 4 :**

ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యం తోనే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి అన్నారు. ఆదివారం కిష్టాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ మునాఫ్ ఇంటి వద్ద సన్న బియ్యంతో వండిన భోజనాన్ని తిన్నారు. అనంతరం మాట్లాడుతూ ముందుగా ఇంత అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

మంథని వార్త

# చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న కాకతీయ పాఠశాలలో 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో తమ చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు సుమారు కొన్ని సంవత్సరాల కిందట తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదిక పై కలుసుకోవాలన్న ఆలోచనతో గత నెల రోజుల నుంచి ప్రణాళిక రూపొందించుకొని, ఈరోజు సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ఈ సందర్భంగా తమకు చదువు బోధించిన గురువులకు మోమెంటోలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. బాల్యంలో తమ చదువుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, ఎక్కడెక్కడ స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతోగానో ఆనందాన్ని ఇచ్చిందని, తమ ఉపన్యాసాలలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిడి తిరుపతిరెడ్డి, మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో తమ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులందరినీ ఒకే వేదికపై చూడటం సంతోషంగా ఉందన్నారు తమ దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు మంచి నడవడికతో ఉద్యోగాలు చేసుకోవడం మాకు గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కోటేశ్వర్, ముస్కు తిరుపతి ముస్కు శ్రీనివాస్ జంగ రాజేందర్ రెడ్డి,గుట్ల రాజు, వడ్లాల జగన్,రాజేశ్వరరావు, ఎండి ముఖషీర్, కోట సదయ్య, రాజ కొమురయ్య, మెట్టు శ్రీకాంత్ శ్రీరాములు,పూర్వ విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నీలం కీర్తి వంశీకృష్ణ దంపతుల పుత్రిక మన్విత కర్ణవేదన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.

## 47.7శాతం పన్ను వసూలతో మొదటి స్థానంలో రామగుండం కార్పొరేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎర్లీ బర్డ్ ఆఫర్‌లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆసి ప్తన్ను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ వర్తించే పథకానికి రామగుండం నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని నగర కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాటికి రామగుండం నగర పాలక సంస్థ 47 .6 శాతం పన్ను వసూళ్లు సాధించి రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లన్నింటిలో మొదటి స్థానంలో కొనసాగుతున్నదని తెలిపారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించిన నాటి నుండి ప్రతిరోజూ సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షి స్తూ పన్ను వసూళ్లు పెరిగేలా ౘైతన్య పరుస్తున్నామని, దీంతో నగర పాలక సంస్థ 202526 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను మొత్తం డిమాండ్ రూ.18 కోట్ల 94 లక్షలు కాగా, సుమారు 9 కోట్ల రూపాయలకు పైగా ఇప్పటికే వసూలు అయిందని తెలిపారు. కాగా 5 శాతం రాయితీ పథకం ముగింపు గడువు మరో మూడు రోజుల్లో మే 7వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో త్వరపడి పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గండు సంజీవ్ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోరేవు సంపత్ ఆధ్వర్యంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ మాజీ ఎంపీటీసీ దందె వెంకటేశం,జూలపల్లి వ్యవసాయ డైరెక్టర్ కొండ సంతోష్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మారం రాకేష్,గద్దం కృష్ణారెడ్డి,వెరుకు కనకయ్య,ఆవుల సంతోష్,గుండా సాగర్,కొంజర్ల శ్రీనివాస్,మోహన్ రెడ్డి,బొంగాని శ్రీనివాస్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరితోట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గడప పూజా కార్యక్రమం

ప్రభాతవార్త-ఎలిగేడు:

ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం బ్రాహ్మణ పురోహితుల మంత్రోచ్చరణల మధ్య గడప పెట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు



## వెలమ ఫంక్షన్ హాల్ ప్రారంభం

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం దులికట్ట గ్రామంలోని వెలమ సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్మించుకున్న ఫంక్షన్ హాల్ను ఆదివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు సింగిల్ విండో డైరెక్టర్ పుల్లారావు దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు చక్రధర్ రావు వామన్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా భగీరథ జయంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భగీరథ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి అధ్యక్షత వహించగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా భగీరథ జయంతిని జరుపుతూ ఆయన చరిత్ర, ఇతివృత్తం సమాజానికి తెలియజేయడం సంతోషదాయకమని అన్నారు. గంగను భువి నుంచి దివికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నగర (ఉప్పర) సంఘం జిల్లా అధ్యక్షులు మరుకు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎంజాల సదానందం, కోశాధికారి దేవనూరి తిరుపతి, రాఘవపూర్ గ్రామ నగర సంఘం అధ్యక్షులు గాండ్ల సదయ్య, తాడిశెట్టి శ్రీకాంత్, ఐలి రాజకుమార్, ఐలి సత్యం, గుంటి సారయ్య, ఎంజాల శ్రీనివాస్, ఎంజాల విజయ్, కొడపత్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎలిగేడులో భూభారతి రెవెన్యూ సదస్సు

పభాతవార్త-ఎలిగేడు:



ప్రభుత్వం ఎలిగేడు మండలాన్ని భూభారతి పైలెట్ మండలం గా ఎంపిక చేసి ఆదేశాలు జారీ చేయడంతో మే 5 నుండి 19 వరకు గ్రామాల వారిగా భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు గ్రామాల్లో భూ సమస్యలు ఉంటే దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాదాసి నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.

## బిజెపిలో నూతన నియామకాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:







బిజెపి పార్టీ రామగుండం నియోజక వర్గంలోని మూడు మండలాల నూతన అధ్యక్షులను నియమించారు. పెద్దపల్లి జిల్లా అకేషన్స్ బ్యాంకెట్ హాల్‌లో బిజెపి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రభారీలతో కలిసి సంస్థాగత సంరచన జిల్లాస్థాయి వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు కోనేటి అంజు కుమార్ రెడ్డి, జిల్లా సంస్థాగత సంరచన ప్రభారీ ఎర్రవెల్లి రఘునాథ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సురేందర్ రెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని జనగామ మండల అధ్యక్షులుగా గుండబోయిన భూమయ్య, పాలకుర్తి మండల అధ్యక్షులుగా మేర్గు నరేష్ గౌడ్, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులుగా ఊరగొండ అవర్థలను నియమించారు. బీజేపీ వ్యూహాత్మకంగా కార్యకర్తల శిక్షణ, సంస్థాగత పరిపక్వత, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఓటర్లతో బంధాన్ని బలపర్చే దిశగా సాగుతున్నదని తెలిపారు. కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులు పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యమని, సమష్టిగా కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం సులభమవుతుందన్నారు.

# దేవాలయంలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి

దేవస్థానం లోని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి లక్ష్మీ మ్నరసింహస్వామి దేవాలయంలో గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న 19 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెరుగగా, పెరిగిన వేతనాలకు సంబంధించి ఆర్డర్ కాపీని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదరు ఉద్యోగులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్ మ్ణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చాలా సంవత్సరాల నుండి చాలీచాలని వేతనంతో విధులు నిర్వహిస్తున్నారని, ఇటీవల వారి సమస్యల్ని తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. దాంతో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి వీరి వేతనాలు పెరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సదరు కాంట్రాక్ట్ ఉద్యోగులు దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ తో కలిసి లక్ష్ మ్ణ్ కుమార్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ధర్మపురి వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి , ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం లోని దట్నూర్ లో మీసాల మల్లయ్య, గంగదేవిపల్లిలో కాసాని నరసయ్య, శ్రీరాములపల్లిలో గాజెంగి మల్లేశం లు అనారోగ్యంతో, ఇతర కారణాలతో మృతిచెంద గా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లన్నపేట కు చెందిన కడమండ సుశీల అనారోగ్యంతో కరీంనగర్ లోని భద్రకాళి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. వారం క్రితం రోడ్డు ప్రమాదం లో మృతిచెందిన అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల రాజలింగయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోస్కుల జలంధర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్, జిల్లా మాజీ రైతుబంధు సభ్యులు ఒరుగంటి అశోక్ రావు, మాజీ ఎఎంసీ చైర్మన్ కాన్పెల్లి హనుమన్లు, మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, మాజీ సర్పంచులు బలభక్తుల కిషన్, రాజ్ కుమార్, బుర్ర తిరుపతి గౌడ్, నాయకులు మాదాసు తిరుపతి, పాదం తిరుపతి, కూన రాజేందర్, మాటేటి తిరుపతి, బోయపోతు అనిత, మీన్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నృసింహాలయంలో ప్రత్యేక పూజలు.

ధర్మపురి, ప్రభాతవార్త.






ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్నరసింహ స్వామి దేవాలయంలో నృసింహ స్వామినవరాత్రోత్స వాల్లో భాగంగా రెండవరోజు ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం, శ్రీ సూక్త, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో పూజలు నిర్వహించారు. అలాగే రుద్రాభిషేకం, స్థాపితా దేవత హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని

## దూట అక్షయ, గొల్లె విక్రంలను సన్మానించిన ఎఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట కు చెందిన దూట శ్రీనివాస్ , లావణ్య దంపతుల కూతురు దూట అక్షయ ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో. మూడవ ర్యాంక్ సాధించింది. అలాగే గోళ్ళే శంకరయ్య , లక్ష్మి మ్ దంపతుల కుమారుడు గోళ్ళే విక్రమ్ సింగరేణి మైనింగ్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాడు. నేతకాని సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి దూట అక్షయ, అలాగే గోళ్ళే విక్రమ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం అధ్యక్షులు మోతె సత్యం, ఉపాధ్యక్షులు దర్శనాల నరేష్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు జాడి సుజాత రాజేశం, బోరకుంట రాజయ్య, సునారికారి కిరణ్, చెరుక కేశవ్, జాడి రాజేశం, దూట సత్యం, మోతే సురేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, కవిత నేతకాని సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ విశ్వాస్‌రెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రామ్‌నగర్ 11కేవి ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తీయుటకు, మరమ్మత్తులు చేయుటకు ఉదయం 7.30 నుండి 11 గంటల వరకు పనులు చేపట్టినందున రెడ్డికాలనీ, రాంనగర్, సుభాస్‌కాలనీ, ఎల్‌బినగర్, లక్ష్మినగర్, బస్టాండ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సమకరించాలని కోరారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఎండపల్లి, ప్రభాతవార్త :

సంజీవని హాస్పటల్, మెడికవర్ హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభిం చింది. సంజీవని ఆసుపత్రిలో ఉదయం 10 నుంచి సాయంత్రం 1గంట వరకు ఈ వైద్య శిబిరం కొనసాగింది. ప్రముఖ వైద్యులు, అనీష్ ప్రశాంత్, నిర్వాహకులు హఫీజ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. టుడి ఎకో ఈసీజీ, జిఆర్బిఎస్, బీపీ షుగర్ మొదలైన పలు రకాల ఉచితంగా పరీక్షలు నిర్వహించారు ,ఈ సందర్భంగా, ఈ సందర్భంగా వైద్యులు ప్రశాంత్ నిర్వాహకులు హఫీజ్ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి మండల ప్రజలు సుమారుగా మూడు వందలకు పైగా తరలివచ్చారని అనూహ్య స్పందన వచ్చిందని రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య పరీక్షలు గ్రామీణ పేద ప్రజలకు ఉచితంగా అందించడానికి తోడ్పడు అందిస్తామని, ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా లశెట్టి మహేష్ ఎన్నిక

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి ట్రాక్టర్ యూనియన్ పట్టణ శాఖ కార్యవర్గానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించగా లశెట్టి మహేష్ గెలుపొందాడు. అధ్యక్షుడి ఎన్నికకు మహేష్ తో పాటు ఎడ్ల భూమన్న పోటీ చేయగా ట్రాక్టర్ యూనియన్ కి సంబంధించి 100 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేశారు. కాగా మహేష్ కు 93 ఓట్లు లభించగా, భూమన్నకు 6 ఓట్లు లభించాయి. మరో ఓటు చెల్లని ఓటుగా గుర్తించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా సంపంగి రవి గెలుపొందగా, కోశాధికారిగా అయ్యోరి లక్ష్మీ మ్నర్సయ్య ఎన్నికయ్యాడు. నూతనంగా గెలుపొందిన కార్యవర్గాన్ని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సన్మానించారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ప్రభుత్వ విప్ పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని ఇస్రాజ్పల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ రాజయ్య ఇటీ వల రోడ్డు ప్రమాదం లో గాయపడి కాలు ను తొలగించగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజి సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజి ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మహేష్, కంది వెంకటేష్, నాయకులు సాన రవీందర్, బైరం రవి, ఒర్పుల లచ్చన్న, వడ్లకొండ చంద్రయ్య, కొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు గొల్లపల్లి మండల కేంద్రంలో ని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా 26వ తేదీన ప్రకటిస్తామని 26 నుండి 31 వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని జూన్ 2 నుండి తరగతులు ప్రారంభమ వుతాయని తెలిపారు. ఎంపీసీ, బిపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## గౌడ సంఘ నాయకుని జన్మదినం

### పలువురు యువకుల రక్తదానం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సతీష్ గౌడ్ తో పాటు 20 మంది యువకులు, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేయడం జరిగింది. కాగా జన్మదినం సందర్భంగా తనతో పాటు పలువురు యువకులు రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారు, ఈ కార్యక్రమంలో సంగ రమేష్, మంతెన సంజీవ్, భోగ అనిల్, విఘ్నేష్, నవీన్, విజయ్, మనోజ్, పవన్, సాయి కుమార్, అంజి, ఎ కే ఫౌండేషన్ ఆర్గనైజర్ బుర్ర బాబు గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కుడి కాలువకు నీటి విడుదల
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల

కొనరావుపేట, ప్రభాతవార్త:







రైతన్నను రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీటిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కుడి కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా వేములవాడ నియోజక వర్గంలోని 12గ్రామాలకు సాగునీరు అందనుందని వెల్లడించారు. ప్యాకేజీ లైన్‌లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా మండలంలోని మల్క పేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట,మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని వివరించారు. పదేళ్లుగా పడావు పడ్డ కాలువ పనులను పూర్తి చేసి, అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని, రైతులకు సాగునీరు అందించిన లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలుపై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయాన్ని తెలుసుకోవాలని, జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేవారని, 2022-23లో 9వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2023-24లో 67వేల 520 మెట్రిక్ టన్నులు, ఈ సీజన్‌లో ఈ ఏడాది నిన్నటి వరకు 72వేల 484 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు. మహిళా తల్లులను కోటీశ్వర్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని, జిల్లాలో 6వందల కోట్లు బ్యాంకు లింకేజీ చేయడం జరిగిందని, కొనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇప్పటికే 30లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, ఈఈ కిషోర్, డిఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారులు, డిఆర్‌డిఓ శేషాద్రి, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, మండల కాంగ్రెస్ నాయకులున్నారు.

# మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

-అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి
-లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి
-కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





సహనానికి.. ఓర్పుకు మహిళలు మారుపేరని, క్రమశిక్షణ పట్టుదల కృషి కటోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలోకరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఉన్న వీ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమోక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్ఎస్కే చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సమా వేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలనీ, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో అనాధి కారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలి పారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని, విద్యార్థులు మహిళలు వృద్ధుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. కోతులు, కుక్కలకు మానవులతో అనుబంధం ఎక్కువగా ఉంటుందని వాటిపై దాడులు చేయకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలోని మహిళా మణులు అందరూ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు మరింత చైతన్యవంతులు కావాలని, పురుషుల ప్రోత్సాహం లేకుండానే అన్ని రంగాల్లో ముందుకెళ్లేలా కృషి చేయాలని, ఆ దిశగా ప్రస్తుతం ముందడుగు పడుతున్నదన్నారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం చైతన్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్ష లేకుండా డెమోక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఆ సంస్థ గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభ పరిణామమని తెలిపారు. డెమొక్రటిక్ సంఘ సంస్థ ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు సైతం ప్రభుత్వం తరఫున తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారికి సైతం స్కూల్ యూనిఫామ్ లు కుట్టే అవకాశం కల్పిస్తా మన్నారు. ప్రముఖ నటి డెమోక్రటిక్ డెమొక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు ఎంఆర్ఎస్కే చైతన్య మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అంటే స్టేజి మీద మాట్లాడం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ఎదిరించడం తోపాటు సమస్యలపై గల మెత్తడమే లక్ష్యంగా మహిళలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని వారిలో చైతన్య నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాల రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా తమ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. మహిళలందరికీ రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను తెలపడంతో పాటు వారిని అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన దాదాపు 25 మంది మహిళా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలు పలు అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో డెమోక్రటిక్ సంఘ ట్రస్ట్ ప్రియ రాజీవ్, ప్రతినిధి షేక్ ఆయుబ్, అడిషనల్

# ప్రశాంతంగా నీట్ పరీక్ష

-పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాం
-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
-నాచుపల్లి జేఎన్టీయూలో పరీక్ష కేంద్రాల పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నీటి పరీక్ష ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. నీట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 758 పరీక్ష విద్యార్థులు పరీక్షలు రాశారని, మొదటి సెంటర్లో 480, రెండవ సెంటర్లో 278 ఎగ్జామ్ రాశారని తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మొదటి పరీక్ష కేంద్రంలో 13 మంది ఆబ్సెంట్,రెండవ పరీక్ష కేంద్రంలో ఐదుగురు ఆబ్సెంట్ అయ్యారని,మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. విద్యార్థులు మొత్తం 740 మంది పరీక్ష రాశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష లు ప్రశాంతత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్ కొడిమ్యాల తహసిల్దార్ రమేష్ సీఐ. ఎస్సై లు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు జస్టిస్ శ్రీ లక్ష్మి గణపతి దర్శనం, స్వామివారి దర్శనం చేసుకొని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాటు చేయగా, ఆలయ అర్చకులు, వేద పండితులు జస్టిస్ మధుసూదన్‌కు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ జస్టిస్ మధుసూదన్‌కు శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రొటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి.అశోక్, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, నునుగొండ రాజేందర్, పురాణం వంశీ మోహన్, గొట్టం గిరి బాబు తదితరులున్నారు.

## భగీరథ మహర్షికి కలెక్టర్ ఘన నివాళి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



శ్రీ భగీరథ మహర్షికి జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శ్రీ భగీరథ మహర్షికి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.